

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52. సంచిక 183



విజయవాడ, గురువారం 7-10-1965 THE ANDHRA PATRIKA MORNING * * 6 పుటలు : 8 పైసలు

భారత్ తిరిగి దాడిచేస్తుందనే ఆరోపణతో పాక్ కొత్త ఎత్తు

4 గురు సభ్యులతో భద్రతామండలి సంఘం ఏర్పాటుకు పన్నాగం

పాకిస్తాన్ ఒత్తిడుల ప్రతిఘటనకు భారతదేశం కృతనిశ్చయం

సమితి కార్యాలయం, అక్టోబరు 6:

భారతదేశం తమపై దాడి చేయగలదేమోనని దొంగ భయం నటిస్తూ, భారత పాకిస్తాన్‌ల మధ్య రాజకీయ చర్చలు జరిపించేందుకై భద్రతా మండలిలోని నాలుగు అగ్ర రాజ్యాలతో ఒక సంఘం ఏర్పాటు చేయాలని పాకిస్తాన్ ప్రతిపాదించింది.

మండలికి వ్రాసిన ఒక లేఖలో పాకిస్తాన్ యీ ప్రతిపాదన చేసింది.

ఇట్టి సంఘం ఏర్పాటు చేయటాన్ని భారతదేశం తీవ్రంగా ప్రతిఘటించగలదని భారత ప్రతినిధివర్గంవారు స్పష్టం చేశారు. ఇటువంటి సంఘం ఒకటి ఏర్పాటు చేయాలనే సూచన వచ్చినప్పుడు గతవారమే భారతదేశం దీనిని తిరస్కరించింది.

ఏ పేరులో యీ సంఘాన్ని ఏర్పాటు చేసినప్పటికీ, యీ సంఘం ఆశయాలు ఏవైనప్పటికీ, రాజకీయ చర్చలకు భారత్‌ను ఒప్పించి, ఈ చర్చలకు కాల్పుల విరమణకు, ధరాల ఉపసంహరణకు ముడిపెట్టడమే పాకిస్తాన్ ఆశయమని భారతవర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

తిరిగి దాడిజరుపగలనని భారతదేశం బెదిరిస్తున్నదనీ, బహుశా మరొకసారి దాడి జరుగగలదనీ, మండలికి వ్రాసిన లేఖలో పాకిస్తాన్ పేర్కొన్నది.

"ఈ కారణంచేత ఉపఖండంలో క్లిష్ట స్థితిపై మండలి తగిన శ్రద్ధవహించి,నాలుగు రాజ్యాల సంఘం ఏర్పాటును పరిశీలించాలి. ఈ సంఘం తక్షణమే యీ ప్రాంతాన్ని సందర్శించాలి" అని పాకిస్తాన్ తన లేఖలో కోరింది.

ఈ లేఖ అందచేయబడటానికి కొంది గంటలకు ముందే, భారత, పాకిస్తాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ చక్కగా అమలు జరుగుతున్నదని సమితి ప్రతినిధి ఒకరు చెప్పిన విషయం పరిశీలకులు గ్రహించారు.

మండలిలోని నాలుగు శాశ్వత సభ్యదేశాలతో ఒక ఉపసంఘం ఏర్పాటు చేయాలనే సూచన పాశ్చాత్యరాజ్యాలు చేసినదే. దానినే పాకిస్తాన్ తిరిగి తన లేఖలో చిలుక పలుకులు పలికింది.

కాశ్మీరుపై పాకిస్తాన్‌తో చర్చలు జరిపేందుకు భారత్‌ను బలవంతంగా ఒప్పించటమే యీ ప్రతిపాదన అంతర్యమని భారతదేశం భావించి, దీనిని తిరస్కరిస్తున్నది.

తిరిగి మండలి సమావేశం కావాలని పాకిస్తాన్ కోరినప్పటికీ, కాల్పుల విరమణ పర్యవేక్షక సంఘాల సమస్యల పరిశీలన, వాటి ఖర్చుపై చర్చకై మండలి తిరిగి సమావేశం కాగలదని తెలుస్తున్నది.

నాలుగురాజ్యాల సంఘమంటూ ఏర్పడితే దానిని భారతదేశం గుర్తిస్తుందో లేదో వేచి చూడవలసి వున్నది.

పాకిస్తాన్‌తగల రాజకీయ విభేదాల పరిష్కారంలో అమెరికా రష్యాల సంయుక్త ప్రయత్నాలను భారతదేశం ఆమోదించగల అవకాశం వున్నదని వాషింగ్టన్‌కు అందిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

మండలిలో నాలుగు శాశ్వత రాజ్యాలు—అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్‌లో ఒక ఉపసంఘం ఏర్పరచాలని చేసిన సూచనను ప్రతిగా యిట్టి ప్రయత్నాలను భారతదేశం సుముఖంగా వుండగలదని ఢిల్లీలోని అధికార

(మిగతా 5 వ పేజీలో)

తిరిగి చైనా బెదరింపు

భారత్ అతిక్రమణలు జరుపుతున్నట్లు ఆరోపణ

పెకింగ్, అక్టోబర్ 6: భారత సైనికులు తమ భూభాగంలోకి "అతిక్రమణలు" జరిపినట్లు ఆరోపిస్తూ, వాటిని తక్షణమే నిలిపివేయకపోతే "తీవ్ర పరిణామాలు" సంభవించగలవని భారత రాయబార కార్యాలయానికి నేడు అందజేసిన లేఖలో చైనా ప్రభుత్వం హెచ్చరించింది.

[illegible] విదేశాధికారపన్న విషయాన్ని చైనా వార్తాసంస్థ ప్రకటించింది. అక్టోబర్ 2వ తేదీన కొందరు భారత సైనికులు చైనా, సిక్కిం సరిహద్దులోని యాక్‌లాపద్ద చైనీస్ భూభాగంలోకి ప్రవేశించి చైనా సరిహద్దు రక్షణ దళంపై కాల్పులు జరిపారని, తమ సైనికుడొకడు గాయపడ్డాడని,ఈ లేఖలోచైనా పేర్కొన్నది.

అక్టోబర్ 4న భారత సైనికులు యాక్‌లా ప్రాంతంలోనే చైనీస్‌దళంపై రెండుసార్లు కాల్పులు జరిపారని చైనా ప్రభుత్వం ఆరోపించింది.

దురాక్రమణోద్దేశంతో చైనీస్ అతిక్రమణ

యాక్‌లాపద్ద కాల్పులపట్ల పెకింగ్‌కు భారత్ తీవ్ర ఆక్షేపణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 6:

సిక్కింలోని యాక్‌లా ప్రాంతంవద్ద ఈ నెల 4 వ తేదీన చైనా సైనికులు దురాక్రమణ జరిపే ఉద్దేశంతో అతిక్రమణ జరిపి భారతి రక్షణ సిబ్బందిపై కాల్పులు జరపడం వల్ల చైనా ప్రభుత్వానికి భారత్ నేడు తీవ్ర ఆక్షేపణ తెలిపింది.

ఇట్టి ప్రేరేపణ చర్యలను నిలిపివేయవలసిందిగా చైనా ప్రభుత్వాన్ని భారత్ కోరింది. ఈ ఆక్షేపణతో కూడిన లేఖను నేడిక్కడ చైనీస్ రాయబారకార్యాలయానికి అందజేశారు.

—:o:—

ప్రయాణీకుల బస్సుపై పాక్ రైఫిల్ దళాల కాల్పులు

షిల్లాంగ్, అక్టోబరు 6: తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళాలు మొన్న సోమవారంనాడు అస్సాం— తూర్పు పాకిస్తాన్ సరిహద్దులోని దావ్‌కీ చౌకీ సమీపంలో ఒక ప్రయాణీకుల బస్సుపై కాల్పులు జరిపారని అధికార వర్గాలు నేడిక్కడ తెలియజేశారు.

ఈ బస్సు అస్సాం రోడ్డు రవాణా సంస్థకు చెందినది. ఇది షిల్లాంగ్, దావ్‌కీల మధ్య ప్రయాణం చేస్తున్నది. పాక్ రైఫిల్ దళాలు కాల్చిన బుల్లెట్‌లు బస్సుపైగా దూసుకొని పోవడంవల్ల, బస్సులోగాని, దానిలోని ప్రయాణీకులకుగాని ఎలాంటి నష్టం జరుగలేదు.

న్యూయార్క్ ప్రతి మార్కెట్

న్యూయార్క్ ప్రారంభం ధర	అక్టోబర్ 6 29.62
ముగింపు ధర	•

రాష్ట్రపతి రాధాకృష్ణన్ సెప్టెంబరు 30 న బెల్‌గ్రేడ్ విమానాశ్రయంలో దిగినప్పుడు యుగోస్లేవియా పార్లమెంటు స్పీకర్ ఎడ్వర్డ్ కార్డెల్‌జీ స్వాగతం చెప్పారు. (రేడియో ఫోటో)

"ఇండోనీసియా, చైనా పాకిస్తాన్‌ల కుట్ర"

కరాచీ ప్రభుత్వం తమతో దౌత్య సంబంధాలు త్రెంచుకొనడానికి కారణమని మలేసియా ప్రకటన

కౌలాలంపూర్, అక్టోబర్ 6—

దుర్మార్గపు బుద్ధితో పాకిస్తాన్, చైనా, ఇండోనీసియాలు లాలూచీపడినాయని మలేసియా విదేశాంగ మంత్రిత్వ శాఖ నేడొక ప్రకటనలో పేర్కొన్నది.

మలేసియా ప్రతినిధి భద్రతామండలిలో చేసిన వ్యాఖ్యలు, శత్రు చర్యగా ఉన్నవని ఆరోపిస్తూ, పాకిస్తాన్ ఏకపక్షంగా మలేసియాతో దౌత్య సంబంధాలను తెగత్రెంపులు చేసుకొనడం ఆశ్చర్యకరమైన, విచారకరమైన పరిణామమని ఆ ప్రకటనలో తెలిపారు.

పాకిస్తాన్ ప్రభుత్వం తీసుకున్న ఈ కొత్త నిర్ణయం మూడు రాజ్యాల(పాకిస్తాన్, ఇండోనీసియా, కమ్యూనిస్టు చైనా) కూటమి అభివృద్ధిలో మరొక చర్య వంటిదని ఆ ప్రకటనలో వివరించారు.

పాకిస్తాన్ చేసిన వాదం అర్థరహితంగా ఉన్నదని, అది దౌత్య సంబంధాలను తెగత్రెంపులు చేసుకొనడానికి వేరే కారణం తప్పకుండా ఉండి ఉంటుందని, ప్రకటనలో చెప్పారు.

తుంకూ ప్రకటన

పాకిస్తాన్ ఇండోనీసియాతోకలసి మలేసియాకు వ్యతిరేకంగా కుట్ర పన్నుతోందని మలేసియా ప్రధాన మంత్రి శ్రీ తుంకు అబ్దుల్‌రహమాన్ నేడు ఆరోపించారు.

భారత్, పాకిస్తాన్‌ల మధ్య ప్రస్తుతం జరుగుతున్న పోరాటంలో మలేసియా భారత్‌ను సమర్థించిందని ఆరోపిస్తూ పాకిస్తాన్ మలేసియాతో దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకున్నది.

మంత్రివర్గ సమావేశానంతరం శ్రీ తుంకు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ

(మిగతా 5 వ పేజీలో)

పాక్ ఉల్లంఘనలు మితిమీరుతున్న స్థితి

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: అన్ని రంగాలలోను యుద్ధ విరమణను ఉల్లంఘిస్తూ పాకిస్తాన్ తీసుకొంటున్న చర్యలు నానాటికి మితిమీరుతున్నవి

జమ్ము, కాశ్మీర్ ప్రాంతంలోని ఉరీ, నౌషెరా, అఖ్నూర్ రంగాలలో పాకిస్తాన్ ఎనిమిదిసార్లు యుద్ధవిరమణను ఉల్లంఘించింది. హజీఫీర్ కనుమకు పశ్చిమంగాను, నైఋతిగాను, రెండుస్థర మైళ్ల దూరంలో ఉన్న ప్రాంతంలోనున్న స్థావరాలపైన, అఖ్నూర్ రంగంలో దేవా చుట్టుపట్లగల ప్రాంతాలపైన పాకిస్తాన్ దళాలు మెషిన్‌గన్‌లతోను, ఫిరంగులతోను కాల్పులు జరిపాయి.

రూంగర్‌కు అయిదు మైళ్ల ఈశాన్యంగా యుద్ధవిరమణరేఖకు ఈవల భారత భూభాగంలో ఉన్న ఒక ప్రాంతం వైపుకు పాకిస్తాన్ దళాలు వస్తున్నట్లు అక్టోబర్ మూడవ తేదీన కన్పించింది.

పాకిస్తాన్ జరుపుతున్న ఈ యుద్ధవిరమణ ఉల్లంఘన చర్యలన్నింటిని గురించి సమితి పరిశీలకులకు భారత్ ఫిర్యాదు చేసింది.

లాహోర్ రంగంలో శత్రుసేనలు బవుదియాన్‌కు లగ్నేయంగా రెండు మైళ్ల దూరంలోగల ప్రాంతంలోనికి, అరమైలు దూరంలోగల ప్రాంతంలోనికి చొచ్చుకుని వచ్చాయి. ఈ సంఘటనపై సమితి పరిశీలకులకు ఫిర్యాదుచేశాము.

భారత్ పాక్ సేనలసామీప్యస్థితి యుద్ధవిరమణకు ముప్పుచేటు

భద్రతామండలికి ఉథాంట్ నివేదిక

ఐక్యరాజ్య సమితి, అక్టోబర్6 భారత్, పాక్ సైనిక శ్రేణుల మధ్య దూరం 15.20 గజాలు మాత్రమే ఉన్నందున కొన్ని చోట్ల యుద్ధ విరమణకు ప్రమాదం ఏర్పడినదని భద్రతా మండలికి సమర్పించిన నివేదికలో ఉథాంట్ పేర్కొన్నారు.

భారత్—పాక్ యుద్ధవిరమణ అమలుపై పర్యవేక్షణకు కొత్తగా ఏర్పాటైన సమితి పరిశీలక బృందం ప్రధానాధికారి మేజర్ జనరల్ మెక్నాగ్టన్ నుండి అందిన సమాచారం ప్రాతిపదికపై ఉథాంట్ ఈ నివేదికను రూపొందించారు.

యుద్ధవిరమణ జరిగిన ప్రాంతాలలోని పరిస్థితిని సమగ్రంగా పరిశీలించిన పిమ్మట జనరల్ మెక్నాగ్టన్ పై అభిప్రాయాన్ని వ్యక్తపరచినట్లు ఉథాంట్ పేర్కొన్నారు. కొన్ని ప్రదేశాలలో భారత్, పాక్ సైనిక శ్రేణుల మధ్యదూరం 15 నుంచి 20 గజాలవరకు మాత్రమే ఉన్నందున సంఘర్షణలు దాదాపు అనివార్యంగా పరిణమించాయని, యుద్ధవిరమణ ప్రమాదం ఏర్పడిందని జనరల్ మెక్నాగ్టన్ ఉథాంట్‌కు తెలిపారు.

స్వయంపోషకత్వంపై దేశం ఆధారపడాలి

బ్రహ్మానందరెడ్డి ఉద్బోధ: హైదరాబాద్‌లో నూలుమిల్లుకు సంజీవరెడ్డిచే ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 6:

"దేశానికి కష్టాలు, ఆపదలు వచ్చినప్పుడే శాస్త్రవేత్తలు, ఇతరులు దిగుమతులు తగ్గించుకుని స్వయంశక్తిపై పూర్తిగా ఆధారపడే మార్గాన్వేషణ చేసుకోవాలి" అని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇవాళ బాలానగర్‌లో తెలంగాణా స్పిన్నింగ్, వీవింగ్ మిల్స్ లిమిటెడ్ వారి నూలు మిల్లు ప్రారంభోత్సవానికి అధ్యక్షతవహిస్తూ చెప్పారు.

"పారిశ్రామికంగా సంపద పెంపుదలలోను సస్యాభివృద్ధి కార్యక్రమంలో కూడా మనం స్వయం సహాయం, స్వయంపోషకత్వములపై ఆధారపడవలసిన గురుతర బాధ్యత మనపై ఉన్నది. నూలు మిల్లులు స్థాపించలేక పోయిన ఇద్దరు, ముగ్గురు తమంతతామే తమ లైసెన్సు ప్రభుత్వానికి వాపసు చేస్తే ప్రభుత్వం ఇతర మార్గాలను అనుసరించవలసిన అవసరం ఉండదు" అని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

కేంద్ర ప్రభుత్వ ఉక్కు,గనులశాఖమంత్రి డాక్టర్ నీలం సంజీవరెడ్డి విద్యుత్ మీటర్‌ను కొక్కి నూలు కర్మాగారానికి ప్రారంభోత్సవం చేశారు.

ఈ ఉత్సవానికి సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు అనధికార ప్రముఖులు చాలమంది వచ్చారు.

శ్రీ రాజారామేశ్వరరావు అతిథులకు స్వాగతమిస్తూ ఈ కర్మాగార స్థాపనలో ముఖ్యమంత్రి చూపిన ఆదరానికి, చేసిన ప్రత్యేక సహాయానికి కృతజ్ఞత తెలిపివచ్చారు. ఇట్టి పరిశ్రమల స్థాపనకు రాజకీయ స్థిరత్వం అవసరమని గనుక రాష్ట్రంలో ఇట్టి స్థిరత్వమును చేకూర్చిన శ్రీ సంజీవరెడ్డికి జోహార్లర్పించారు. మిల్లు స్థాపనలో ఎదుర్కొన్నటువంటి ఇక్కట్లను పేర్కొంటూ 12 నేల మరకదుడ్డులను 25 లేక 35 వేలవరకు పెంచితే గాని ఈ పరిశ్రమ గిట్టుబాటు కాదని, అందుకు ప్రభుత్వం తగు సహాయం చేస్తుందని ఆశిస్తున్నామని ఆయన వివరించారు.

ముఖ్యమంత్రి తమకు ఉత్సవంలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు కర్మాగార నిర్వాహకులకు ధన్యవాదాలు చెప్తూ, తాము ఈ సంస్థకు ప్రత్యేకంగా చేసిన సహాయం లేదని మిగతా అందరితో పాటుగానే అవసరమైన ప్రోత్సాహం యిచ్చామని తెలియజేశారు.

రాష్ట్రంలో నూలు మిల్లులన్నిటికీ కూడా 25 వేల మరకదుడ్లే యివ్వవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సిఫార్సు చేసిందన్నారు. "ఏటి స్థాపనలో కొన్ని చిక్కులు ఉన్న మాట నిజం. లైసెన్సులు యిచ్చిన వాటిలో ఇద్దరు ముగ్గురు స్థాపన చేయలేదు. ప్రభుత్వం ఇతర చర్యలు తీసుకునే అవసరం కల్పించకుండా అట్టివారు తమ లైసెన్సులను వాపసు చేస్తారని ఆశిస్తున్నాను. హైదరాబాద్ చుట్టూరా అనేక పరిశ్రమలు, కొత్తగా వెలుస్తున్నటువంటి చిమ్నీలు చూసి శ్రీ సంజీవరెడ్డి గారికి ఆనందం కలిగివుంటుందని ఆశిస్తున్నాను. కొద్ది సంవత్సరాలలో ఆంధ్ర ప్రదేశ్ హైదరాబాద్ కూడా పారిశ్రామికంగా అభివృద్ధి చెందకుండా ముందంజ వేయగలదని ఆశిస్తున్నాను. అంతకన్నా నేను హెచ్చు ఆశించడంలేదు. ఈ అత్యవసర పరిస్థితులలోనే యంత్రాలు మున్నగు పరికర విషయమై మన దేశంలో తయారు చేసుకొనే మార్గాలే మనం చూసుకోవాలి. పారిశ్రామిక, వ్యవసాయ రంగాల్లో ఈ విషయమై మన బాధ్యత గురుతరమైనది. ఈ లోటుపాట్లు ఆహారపరిశ్రమకీ రాజకీయానికి కూడా ముడి పడడం విచిత్రంగా ఉంది. అందువల్లనే మనం దిగుమతులు తగ్గించుకొని స్వయంసహాయం మీదనే ఆధారపడాలని విన్నవిస్తున్నాను. మనం మిగలు రాష్ట్రమైనా దేశం అందరితో పాటు కష్ట సుఖాల్లో సమానమైన భాగాన్ని పంచుకోవాలి" (హర్షధ్వానాలు)

"ఆంధ్ర ప్రదేశ్‌కు న్యాయం చేయాలని ఇదివరకు పదేపదే చెబుతున్న మాటలను ఇప్పుడు నేను చెప్పదలచుకోలేదు పరిశ్రమలు పెంచమంటే వ్యవసాయానికి ప్రాముఖ్యం తగ్గించమని కాదు. ఆంధ్ర ప్రదేశ్‌లో గణనీయమైన ఆహార ఉత్పత్తి చేయడానికి కేంద్రాన్ని సహాయం చేయమని కోరాము. మరొక రాష్ట్రం వారు బాధపడుతున్నప్పుడు మనం కడుపునిండా తిని మంచంగా వుండలేము. ఈ సంగతే నేను ప్రధాన మంత్రికితెలియ జేశాను. వచ్చే వర్షాభావ స్వరూపం ఎలా ఉంటుందో చెప్పలేము. పరిశ్రమల అభివృద్ధికి పారిశ్రామిక సహాయ సంస్థ, ప్రభుత్వం కూడా వీలైనంత సహాయం చెయ్యగలదని హామీ యిస్తున్నాను. సంజీవరెడ్డిగారు ఎక్కడ ఉన్నా, ఏ పదవిలో ఉన్నా ఆంధ్రప్రదేశ్‌కు కూడా వారి హృదయంలో కొంచెం తావు యివ్వగలరని మనవారిని , వారు ఆంధ్ర ప్రదేశ్‌ను తమ హృదయంలో ఒక మూల ఉంచుకున్నారని నేను నమ్ముతున్నాను. ఆయన ఆంధ్ర ప్రదేశ్‌కు చేస్తున్న సహాయం నేను బహిరంగంగా స్తుతించవలసినదేనని తెలియజేశారు.

శ్రీ సంజీవరెడ్డి కర్మాగారానికి ప్రారంభోత్సవం చేస్తూ ఈ సంస్థ దినదిన ప్రవర్ధమానం కావాలని, దీని నిర్వాహకులు ఇంకా

(మిగతా 6 వ పేజీలో)

మధ్యజావాలో సైనిక అధికారుల చిత్రవధ

జకార్తా, అక్టోబర్ 6:

మధ్య జావాలో కమ్యూనిస్టులు, తిరుగుబాటు దారులు జరిపిన విప్లవం సందర్భంగా పోరు సైనికాధికారులు చిత్రవధ చేయబడినారని తెలుస్తున్నది.

జోగ్ జకార్తాను విప్లవకారులు వశం చేసుకున్నప్పుడు పోర సైనిక కమాండర్, దళ కమాండర్ చంపబడ్డారని జోగ్ జకార్తా రేడియో గత రాత్రి ప్రకటించింది. జోగ్ జకార్తాను ప్రభుత్వ దళాలు తిరిగి స్వాధీనపరుచుకున్నాయనికూడా ఆ రేడియో తెలియజేసింది.

జోగ్ జకార్తా పద్దనున్న క్వార్టెర్, జైల్‌బావ్‌లలో భీషణ సమరం సాగుతున్నదని జకార్తాకు నేడు వార్తలు అందాయి.

శుక్రవారంనాడు సుకర్నోకు వ్యతిరేకంగా జరిగిన విప్లవంతో అయిదుగురు జనరల్స్, ఒక లెఫ్టినెంట్ మరణించారు. ఆ సంఘటనల వివరాలు సైనిక వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

అక్టోబర్ 1వ తేదీ ఉదయం, సైనిక కమాండర్ జనరల్ అహ్మద్‌యూనీ ఇంటిపై కాల్పులు జరిగాయి. జనరల్ యొక్క రక్షక భటులు తిరిగి కాల్పులు జరిపారు. జనరల్ ఇంటినుంచి బైటికి వచ్చినప్పుడు లయకు తుపాకి గుండ్లు తగిలాయి. నిద్రన ఉలాలు ఆయనను ఒక జీపులో హాలీస్ విమాన స్థావరం సమీపంలో ఉన్న లుబంగ్‌వ్యాణా పొద్దాన లోనికి తీసుకు పోయారు. లోపలి ఆయనను చిత్రహింసలకు గురిచేసి, లుబంగ్‌వ్యాణపద్ద ఒక బావిలో పూడ్చివేశారు.

ముత్తయిదువగానే చనిపోవాలన్నకోరిక సాధించుకొన్న త్యాగమూర్తి కరుణగాథ



విజయా వారి
సి.ఐ.డి
డైరెక్షన్.. పాణిక్స
నిర్మాతలు..నాగిరెడ్డి · చక్రపాణి

అక్టోబర్ 2 వ తేదీ... 01 జమ్మూదోట్టుపంబాడు ప్రధాన త్రోవ [illegible] అభిమానులు అభినందిస్తున్న దృశ్యం.

ఉన్నతికొరకు సిద్ధముగా నున్నారు

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్.
వి. జి. ఎన్. గోల్డన్‌గైడు బూ. 3—00
పోస్టేజి బిళ్లా. 1—00 అదనం
వి. జి. ఎన్. పబ్లిషర్స్.
అమలాపురం, తూ. గో. జిల్లా.

గాంధిగ్రాం హైస్కూలు
విశాఖపట్నం-5. కావలెను
1. మేథమేటిక్స్ బి.ఇడి. 2. సైన్సు బి.ఇడి. (ఫిజికల్ సైన్సు మెయిన్) 3. గ్రేడ్ II తెలుగు పండితులు 4. ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచరు.
రాష్ట్రప్రభుత్వపు స్కేలులో వేతనములు ఇవ్వబడును. అర్హతగల అభ్యర్థులనుండి దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేదీ 15—10—65. ధరఖాస్తు కాపీ డి. ఇ. ఒ. విశాఖపట్నంకు పంపవలెను.
(సం) వి. లక్ష్మీనారాయణరావు,
కరస్పాండెంటు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్
ప్రకటన నెం : 24/1965—66
గ్రూప్ iv సర్వీసెస్
(SSLC స్థాయి) పరీక్ష, 65
తేది 1—9—1965 నాడు తేదీ 3—9—65 నాడు వార్తాపత్రికలలో ప్రకటింపబడిన పై కమిషన్‌వారి నెం: 24/1965—66 ప్రకటన ప్రకారము గ్రూప్ iv సర్వీసెస్ (SSLC స్థాయి) పరీక్షలకు లోగడ ప్రకటించినట్లు దరఖాస్తులు అందుకొనుటకు నిర్ణయించిన ఆఖరు తేదీ 30—9—1965 తేదీ సా. 5 గంటలనుండి యిప్పుడు తేది 15—10—1965 సా. 5 గంటలవరకు పొడిగింపబడినదని యీ ప్రకటనద్వారా తెలుపడమైనది.
అభ్యర్థులు తమ దరఖాస్తులు సరియైన అధికారి ద్వారా పంపవలసియున్నను, దానిని 15—10—65 తేదీలోగా చేరునట్లు పంపవలెను.

చర్మవ్యాధులచే
బాధపడువారికి ముఖ్య విషయం:
మా ప్రధాన వైద్యుల
[illegible] నారాయణన్ B.A.BL
ప్రసిద్ధ సిద్ధ వైద్యులు చర్మ వ్యాధుల నిపుణులు ఈ క్రింది కేంద్రములకు పని వారిలో తామరతెల్లమచ్చలు నిదుము. పనాయి [illegible] పోయినలంగలారు వీరిని సంప్రదించి నిదుములు పుచ్చుకొనండి.
కడప: 9 అక్టోబరు పై నూరు వోడరన్ షాప్, మెయిన్‌రోడ్; తిరుపతి: 10 అక్టోబరు మ్యాభీమాలాడ్డి, రైల్వేస్టేషన్ సమీపము. [illegible] 11 అక్టోబరు భీమాలాడ్డి. [illegible] 12 అక్టోబరు న్యూకోమలాలాడ్డి.
ANANDA VAIDYA SALA PALNI (S.I.

అత్మకూరు గ్రామపంచాయితీ (కర్నూలుజిల్లా)
టెండరు నోటీసు
కర్నూలుజిల్లా, అత్మకూరు గ్రామపంచాయితీకి చెందిన యీ క్రింద కనుపరచిన పనులకు 11—10—1965 వ తేదీ సాయంత్రం 4 గంటలవరకు సీలువేసిన టెండర్లు క్రింద సంతకము చేసినవారిచేగాని, వారి అనుమతి పొందినవారిచేగాని తీసికొనబడును. మరియు సదరు టెండర్లు అదేదినము 4½ గంటలకు తెరువబడును. కనుక టెండరుదారులు ఎవరైనా ఆయా పనుల కెదురుగా నిర్దేశించిన ధరావత్తులు చెల్లించి, టెండరు షరతులకు లోబడి టెండర్లు దాఖలు చేసికొనవచ్చును. టెండరు షరతులు మరియు అదనపు వివరములు ఆఫీసు పని చేయు కాలములో తెలిసికొనవచ్చును.

వరుస నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తము	ధరావత్తు
		రు.	రు.
1.	చల్లా పాడిరెడ్డి యింటినుండి రెడ్డిగారి రచ్చకట్టవరకు సి. సి. రోడ్డు వేయుట.	3500	175
2.	రెడ్డిగారి బావినుండి మెయిన్‌రోడ్డు వరకు సి. సి. రోడ్డు వేయుట.	2100	105
3.	కొత్తపేటలో మమ్మదు రసూలుషాపుపెద్ద జెడ్‌డాం కట్టుట.	1650	82
4.	మీరాసాబు వీధిలో అబ్దుల్ మాలిక్ షాపునుండి జండా అరుగు వరకు సి. సి. రోడ్డు వేయుట.	2450	122
5.	కొత్తపేట రెట్టిసీనుండి మెయిన్ డ్రెయిన్ కలియువరకు డ్రెయిన్ కట్టుట.	1000	50
6.	జిల్లా ఫారెస్టు ఆఫీసునుండి డి. లక్ష్మయ్య యింటివరకు సి. సి. రోడ్డు వేయుట.	5000	250
7.	పంచాయితీ ఆఫీసునుండి పడ్డ రామాపురం రోడ్డు జంక్షను వరకు సి. సి. రోడ్డు వేయుట.	5000	250
8.	లిక్కయ్య దర్గానుండి సుభాన్‌సింగ్ యింటివరకు సి. సి. రోడ్డు వేయుట.	5000	250
9.	కోనేరుదగ్గర మమ్మదు రసూల్ షాపునుండి పడ్డపేట రస్తా జంక్షను వరకు సి. సి. రోడ్డు వేయుట.	5000	250
10.	మెయిన్‌రోడ్డునుండి రామకృష్ణారెడ్డి ఇంటిమీదుగా జండా అరుగువరకు సి. సి. రోడ్డు వేయుట.	7700	385
11.	డ్రైవరు హనుమంతు ఇంటినుండి మెయిన్‌రోడ్డు వరకు సి. సి. రోడ్డు వేయుట.	5000	250
12.	మారం రామచంద్రయ్య షాపునుండి 200అ. పొడవున బెడ్ డాము వరకు సి. సి. స్టాన్ వేయుట.	3650	182
13.	సుల్తాన్‌సాబు యింటినుండి క్రింది డోనువరకు మెటలు రోడ్డు వేయుట.	2400	120
14.	రాజమన్నుదుగారి పెద్దమసీదు జాసాబు యింటివద్ద కల్వర్టు నుండి మెయిన్ డ్రెయిన్ పరియువరకు డ్రెయిన్ కట్టుట.	1900	95
15.	కొత్తపేట మసీదునుండి 400 అ. పొడవువరకు పడ్డపేట మీరుగా సి. సి. రోడ్డు వేయుట.	5000	250

గమనిక: పై కనుపరచిన 1 నుండి 5 వరకుగల పనులకు ఎస్టిమేటు మేరకు అవసరమగు సిమెంటు డిపార్టుమెంటుద్వారా సప్లయి చేయబడును. తదితర పనులకు కంట్రాక్టరే తన స్వంతబాధ్యతలపైన సిమెంటు తెచ్చుకొని పనులు 31—3—1966 వ తేదీలోపల పూర్తిచేయవలయును.

అత్మకూరు, 1—10—65
(సం) కె. శివయ్య దొరి,
కార్యనిర్వహణాధికారి.

విజయవాడ వార్తలు

పౌరరక్షణ శిక్షణ కార్యక్రమం

జిల్లా కలెక్టర్ ప్రకటన

విజయవాడ, అక్టోబర్ 5 : పౌర రక్షణలో తీవ్ర శిక్షణ తరగతులు విజయవాడలో ప్రారంభించ నిశ్చయించినట్లు యీ సాయంకాలం సబ్ కలెక్టరు ఆఫీసులో జరిగిన సమావేశంలో కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ జె. వి. జాన్‌సన్ ప్రకటించారు. బహుశా 9వ తారీఖు సాయంత్రం ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, కేంద్ర ఆహార శాఖ మంత్రి సి. సుబ్రహ్మణ్యం గారల ఆధ్వర్యాన యీ తరగతులు ప్రారంభింపబడ గలవు అని ఆయన తమ ఆశాభావం ప్రకటించారు.

ప్రభుత్వంలో తరగతులు 10 రోజుల పాటు జరుగుతాయని, తమ ఆఫీసు ఆవరణలోనే తగు ఏర్పాట్లు జరుగుతాయని సబ్ కలెక్టర్ శ్రీ కుప్పురావు ప్రకటించారు. ప్రథమ వైద్యచికిత్స, మంటల చల్లార్చుటం, పౌరరక్షణకు సంబంధించిన అంశాలలో ప్రమంగాల పూర్వకంగా, ప్రయోగాత్మకంగా శిక్షణ యివ్వబడుతుందని తెలియచేశారు. మొదటి దశలో 105 మందికి శిక్షణ యివ్వబడుతుందని యీ ప్రథమ దశలో ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక సంస్థల ఉద్యోగులు శిక్షణ పొందటానికి ఏర్పాట్లు చేశామని ఆయన తెలియచేశారు. అనుభవాన్ని పురస్కరించుకొని యితరులకు యీ శిక్షణ విస్తరింప చేయాలని, యీ కృషిలో అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలకు చెందిన పౌరులందరి సహకారం పొందటానికి ప్రయత్నం చేయగలమని ఆయన వాగ్దానం చేశారు. తెల్లయూనిఫారం ధరించి శిక్షణ పొందుతామని తెలియ జేశారు. శ్రీయుతులు కాకాని వెంకటరత్నం, డా. టి. వి. ఎస్. చలపతిరావు, వెల్లంకి విశ్వేశ్వరరావు, ఈడ్పుగంటి బాలవీరరాఘవయ్య, జి. ఎస్. రాజు, నార్ల వెంకటేశ్వరరావు, జి. వి. ఎల్. నరసింహారావు, భాయన అప్పారావు, కొమరగిరి కృష్ణమోహన్‌రావు, కోటేశ్వరరావు, సూరిపెద్ది కృష్ణమూర్తి, శిష్టా వెంటు చౌదరి కొన్ని సూచనలు చేశారు. ఉద్యోగస్థులను శిక్షణకు ఉపయోగించటం కన్నా వారిని వారి ఉద్యోగ విధుల నిర్వహణకే వదిలివేసి, పౌర రక్షణ కార్యక్రమం పౌరులే నిర్వహించాలనే ఉత్సాహం ప్రజలలో కలగచేసేందుకు ప్రతి దానికి అధికారుల కోసం ఎదురు చూడకుండా ప్రజలు తమ స్వధర్మాన్ని నిర్వహించటం కోసం మొదటి దశలో కూడ కొందరి పౌరులను చేర్చుకోవాలని సూచించారు.

గ్రామస్థులకు కూడ కొందరికి వీరితో పాటే శిక్షణ యివ్వాలని మరికొందరు సూచించారు. మొత్తం మీద పౌరరక్షణ కార్యక్రమం నిర్వహించటంపట్ల చాలామంది సభ్యులు తమ అసంతృప్తి ప్రకటించారు. చాల మందకొడిగా నడుస్తున్నదని యుద్ధ ప్రమాదం ఎంత తీవ్ర పరిణామం చెందుతుందో అందుకు తగ్గట్టుగా లేదన్నారు.

శ్రీ బాదేటి శేషగిరిరావు అత్యవసర పరిస్థితి ఉన్నంతకాలం ప్రతినెలా రు 1000లు, తమ సిబ్బంది వద్దే 250 రూపాయలు యివ్వగలరని డా. టి. వి. ఎస్. చలపతిరావు ప్రకటించారు.

విజయవాడ మున్సిపల్ వ్యవహారాలు

చైర్మన్ ఖుద్దూస్‌పై క్రమశిక్షణ చర్య

విజయవాడ, అక్టోబర్ 5: మున్సిపల్ చైర్మన్ పై క్రమశిక్షణ చర్య తీసుకోవానికి విజయవాడ సిటీ కాంగ్రెసు కమిటికి హక్కు కలదని ప్రదేశ్ కాంగ్రెసు సంఘం వారు శ్రీ ఖుద్దూస్‌కు తెలియజేశారు. సిటీ కాంగ్రెస్ కమిటివారి చర్యపై శ్రీ ఖుద్దూస్ పెట్టుకున్న అప్పీలు దరఖాస్తు కాంగ్రెసు నిబంధనల ప్రకారం పక్రమ పద్ధతిలో లేదని, అయినా అప్పీలు దాఖలుచేసుకునేలోపుగా క్రమశిక్షణ చర్యకు తోబడి ప్రవర్తింపవలసిందిగా ప్రదేశ్ కాంగ్రెసు సంఘంవారు హెచ్చరించారు.

తమ చర్యను ప్రదేశ్ కాంగ్రెసు సంఘం వారు ధృవపరిచినట్లుగా సిటీ కాంగ్రెసు కమిటి వారు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సభ్యులకు తెలియ చేశారు. ఈ లోపుగానే మున్సిపల్ కాంగ్రెసు పార్టీలో మెజారిటీ బయలుదేరినట్లుగా శ్రీ ఖుద్దూస్‌కు ఎదురు తిరిగినట్లు తెలుస్తోంది.

ఇన్నాళ్లుగా మున్సిపల్ కాంగ్రెసు పార్టీలో బయలుదేరిన తర్జనభర్జనలు యిప్పుడు ముదిరి ఒక పాకాన పడ్డట్టు కనిపిస్తోంది. దీని మూలంగా విజయవాడ పట్టణ కాంగ్రెసు వ్యవహారాలలో కొన్ని హెచ్చుతగ్గులు జరగగలవని భావించబడుతోంది.

కర్ణాటక సంగీతం ఆనందించే శ్రోతలు తక్కువ

సంగీత నాటక అకాడమి అధ్యక్షుని విచారం

విజయవాడ, అక్టోబరు5: "ఆంధ్రదేశంలో కచ్చేరీ చేసే సామర్థ్యం కల కర్ణాటక సంగీత విద్వాంసులు ఉన్నా ఆ సంగీతాన్ని శ్రద్ధగా విని ఆనందించే శ్రోతలు యింకా తయారు కాలేదు." అని ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ పసల సూర్యచంద్రరావు యిక్కడ శ్రీ సద్గురు సంగీత సభవారు - దసరా సందర్భంలో ఏర్పాటు చేసిన సంగీత ఉత్సవాలలో పాల్గొని తమ విచారం ప్రకటించారు. చక్కని శాస్త్రీయమైన కర్ణాటక సంగీతాన్ని ఆనందించేటందుకు అనువైన వాతావరణం అవసరమని అట్టి వాతావరణం అవసరమని కలగచేయటానికి శ్రీ సద్గురు సంగీతసభవారు విజయవాడలో తగిన బీజాలు నాటిందుకు తమ సంతోషాన్ని వెల్లడించారు. ఈ సభ చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు.

దసరా సందర్భంగా శ్రీ సద్గురు సంగీత సభవారు రెండు రోజుల కార్యక్రమం ఏర్పాటు చేశారు. 2 వ తారీఖు శ్రీ రామ్నాథ్ కృష్ణన్ గాత్ర కచ్చేరి జరిగింది. శ్రీ ఎన్. సి. హెచ్. కృష్ణమాచార్యులు ఫిడేలు, శ్రీ మహాదేవరాధాకృష్ణ రాజు మృదంగం వాయించారు. శ్రీ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో ఏర్పాటు చేయబడిన యీ ఉత్సవంలో రెండవరోజు 3 వ తేదీన కీర్తిశేషులు ప్రఖ్యాత వాయులీన విద్వాంసులు శ్రీ ద్వారం నరసింగరావు పుత్రులు, పుత్రికలు కలసి చేరి చేశారు. శ్రీ ద్వారం దుర్గాప్రసాదరావు శ్రీమతి రంగా కుమారి, కుమారి మనోరమ కలసి ఫిడేలు వాయించారు. శ్రీ శాంతారకాశ్ మృదంగం వాయించారు. ఒకే కుటుంబానికి అందులో ప్రసిద్ధమైన ద్వారం వారి కుటుంబమునకు చెందిన వీరి వాయిద్య కచ్చేరి స్వర్గీయ వెంకటస్వామినాయుడు, నరసింగరావునాయుడు గార్ల వాయిద్యాన్ని జ్ఞప్తికి తెచ్చి శ్రోతలకెంతో ఆనందం చేకూర్చింది. కుమారి మనోరమ 1965 లో రేడియో పోటీలలో రాష్ట్రపతి అవార్డు పొందింది.

ప్రభుత్వ సంగీత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ నేదునూరి కృష్ణమూర్తి ప్రసంగిస్తూ తాము కీ. శే. శ్రీ ద్వారం నరసింగరావుద్వారా 5 సంవత్సరాలు సంగీత విద్య నేర్చుకున్నామని, యీ పిల్లల వాయిద్యంలో శ్రీ ద్వారం వారి విశిష్టత కనిపిస్తోందని ప్రశంసించారు.

సద్గురు సంగీతసభ కార్యదర్శి శ్రీ బి. విశ్వనాథరావు స్వాగతం పలికారు. అధ్యక్షులు శ్రీ శ్రీరాం భీమశంకరం వందన సమర్పణ చేశారు.

విజయవాడ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఉద్యోగుల సంఘ ఎన్నికలు

విజయవాడ, అక్టోబర్ 5— విజయవాడ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఉద్యోగుల సంఘానికి శ్రీయుతులు వెలగపూడి నాగేశ్వరరావు (అధ్యక్షులు), ముసునూరి పూర్ణచంద్రరావు (ఉపాధ్యక్షులు), అడుసుమల్లి వెంకటేశ్వరరావు (కార్యదర్శి), అబ్దుల్ రహమాన్ (సంయుక్త కార్యదర్శి) నందూరి పార్థసారథి అయ్యంగారు (కోశాధికారి), కె. ఎ. భాస్కరరావు, యు. వి. జనార్దనరావు, యు. సుబ్బారావు, ఎ. రామమోహనరావు, కె. శేషగిరిరావు, యం. దుర్గారావు సభ్యులు.

కల్చరల్ క్లబ్ నూతన కార్యవర్గం

విజయవాడ, అక్టోబర్ 5: పుష్పమ్మతోట కల్చరల్ క్లబ్ ప్రథమ వార్షికోత్సవం ఇక్కడ జరిగిన సందర్భంలో నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. శ్రీయుతులు డి. రాధాకృష్ణమూర్తి (అధ్యక్షులు) జై. రాన్‌చంద్, పి. వెంకటలాన్ (ఉపాధ్యక్షులు) డి. ఎం. కె. గాంధి (కార్యదర్శి), జి. కృష్ణమూర్తి (సహాయ కార్యదర్శి), ఎస్. వి. ఎల్. నరసింహమూర్తి (కోశాధికారి)గా ఎన్నికైనారు.

పాకిస్తాన్ చర్యలకు ప్రతికారంగా ఇటీవల చెన్నపురిలో గృహిణులు జరిపిన ప్రదర్శనంలో ఘోషిస్త్రీలు కూడా పాల్గొన్నారు.

ఆహార స్వయం సమృద్ధి ఐకమత్య సాధనకు దీక్ష

మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఉద్బోధ

(స్వకీయ విలేకరి)

అనంతపురం, అక్టోబర్ 30 : ఆహార స్వయంసమృద్ధి, ఐకమత్య సాధనకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు దీక్ష వహించాలని మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఉద్బోధించారు.

క్రీడలవారం ఇక్కడ జరిగిన జిల్లాపరిషత్ సభ్యుల అవసర సమావేశంలో మాట్లాడుతూ ఆయన యిలా అన్నారు. "దేశరక్షణతోపాటు, ఆహారకొరతను తీర్చుటపై కూడా పెద్దల దృష్టి కేంద్రీకరింపబడినది. తిండిగింజలకై పరదేశములపై ఆధారపడకుండా ఉండవలెనని ప్రధాని దృఢసంకల్పులై ఉన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వానికి అండగా నుండి, దేశరక్షణ, ఆహార స్వయం సమృద్ధి, ఐకమత్య సాధనకు దీక్షవహించి, ఆచరణయోగ్యమైన సలహాలు యివ్వవలసినదిగా కోరుచున్నాను. ఆహార విషయంలో స్వయం సమృద్ధతను సాధించుటకు రైతులను ప్రోత్సహించు ఉపాయము ఆలోచించి చెప్పాలి. యుద్ధపరిస్థితిని సంఘద్రోహులు అవకాశంగా తీసుకోకుండా చూడటంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, సంస్థలు ప్రభుత్వంతో సహకరించాలి. భాగ్యము చీకటిబజారు చేరకుండా చూడటంలో ప్రజాప్రతినిధుల సహకార మవసరము."

సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ టి. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, స్వయంశక్తితో దేశరక్షణకు ఆహారకొరతను తీర్చుటకు, ధరల పెరుగుదల నరికట్టుటకు పూనుకోవలె నన్నారు.

—:o:—

కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం పర్యటన కార్యక్రమం

విజయవాడ, అక్టోబరు 6 : కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం విజయవాడలో 9 వ తారీఖు ఉదయం 10 గంటలనుండి 12 గంటలవరకు వ్యవసాయ సదస్సుకు హాజరవుతారు. మధ్యాహ్నం 2—30 గంటలకు బందరులోని గన్నవరంలో 'వీర్యబ్యాంకు'ను డా. రాయుడు పరిశీలిస్తారు. అక్కడనుంచి అటుకూరు వెళ్లి శ్రీ రాజమన్నారు పొలాలను పరిశీలిస్తారు. తరువాత ముదినేపల్లిలో శ్రీ ఎర్నేని వెంకటేశ్వరరావు పొలము వెలుగులో అనుపత్రి, పాలకేంద్రం కేంద్రం చూస్తారు. అటు తర్వాత శంకర్లపురంలో స్రీశైలపురు శ్రీనివాసన్ పొలాన్ని పరిశీలిస్తారు. తరువాత గుడ్లవల్లేరులో వల్లభనేని రంగయ్య పశుగణాన్ని, నెహ్రూ పశు కేంద్రాన్ని, గుడ్లవల్లేరు పశువులు, పశువుల అభివృద్ధి కార్యక్రమాన్ని తిలకిస్తారు. అక్కడనుంచి పామర్రు వచ్చి, పామర్రులో పాల శీతల కేంద్రాన్ని పరిశీలించి రాత్రి 7—30 గంటలకు విజయవాడ విచ్చేసి రాత్రి 10—15 గంటలకు మద్రాసు వెళ్తారు. కేంద్రమంత్రితోపాటు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి, ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ పశుపోషణశాఖమంత్రి, యింకా అనేక అధికార, అనధికార ప్రముఖులు కూడ యీ పర్యటనలో పాల్గొనవచ్చు అని ప్రాజెక్టు అధికారి శ్రీ డి. సంజీవరెడ్డి ప్రకటిస్తున్నారు.

—:o:—

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, అక్టోబర్ 6:

వెండి కిలోగ్రాం	రు. 204—00
వెండి చిల్లరధర 10 గ్రాములకు	రు. 3—10

వేరుశనగనూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా 100కిలో గ్రాములకు రేటు రు. 275—00

వేరుశనగకాయలు

బోల్డు 80 కిలోగ్రాములు	
నుడిరియర్	
కోడి పటాణి	రు. 112—00
ఆముదం	
100 కిలోగ్రాములు	
తిరువతూరు	215—00
కొబ్బరినూనె	
క్లిఎన్. ఎస్.	రు. 81—50
ఆరోన్	రు. 80 50
రాజా	రు. 80—50
వేరుశెనగపిండి	
72 కిలో బస్తా.	రు. 35—00

చిత్రరూపంలో ఆంధ్రులస్వర్ణయుగం

హైదరాబాద్ చిత్రకారుని అద్వితీయ ప్రతిభ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 5: ఆంధ్ర దేశ చరిత్రలో మహోజ్వలాధ్యాయమైన 'శాతవాహన' కాలాన్ని ప్రస్ఫుటం చేసే మహోత్తమమైన చిత్రరూపు ఒకటి ఇటీవలనే పూర్తి అయింది.

12 అడుగుల పొడవు, 4 అడుగుల వెడల్పు ఉన్న ఈ చిత్రాన్ని, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ చిత్రకారుడు శ్రీ సయ్యద్ బిన్ మహమ్మద్ చిత్రించారు.

శ్రీ మహమ్మద్ ఈ చిత్రం కోసం దశాబ్దం కాలం వెచ్చించారు. ఆ కాలం నాటి పరిస్థితికి రూపకల్పన చేయటం కోసం, అహోరాత్రాలు, అకుంఠితమైన కర్తవ్య దీక్షతో, అనాహారంతో ఆయన కృషి చేశారు.

ఈ చిత్రాన్ని పార్లమెంటు భవనంలో అలంకరిస్తారు. అతి జాగ్రత్తగా బంగీట్టి ఇటీవలనే ఆ చిత్రాన్ని ఒక రైలు వ్యాగన్‌లో న్యూఢిల్లీ, పంపించారు.

గౌతమీ పుత్ర శాతకర్ణి, రుద్రదాముని పాలనాకాలాన్ని చిత్రించ వలసిందిగా శ్రీ సయ్యద్‌కు భారత ప్రభుత్వం నియమించింది.

ఆకాలపులంధ్ర దేశవైభవాన్ని, సౌందర్యాన్ని సంస్కృతిని చిత్రకారుడు ఈ చిత్రంలో ప్రతిఫలింప జేశాడు. సాంచీ, అమరావతి శిల్ప సౌందర్యాన్ని ఈ చిత్రంలో చూడవచ్చు. పేద ప్రజల నుంచి చక్రవర్తి దాకా అందరూ ధరించే దుస్తులను, ఆనాటి ఆయుధాలను, నాణాలను, పగడను, ఇతర వినియోగ వస్తువులను చిత్రకారుడు ఈ చిత్రంలో చిత్రించిన తీరు చూస్తే, ఆయన ఎంత క్రమబద్ధంగా పరిశోధన జరిపారో తేటతెల్ల మవుతుంది.

సాంస్కృతిక విషయాలను పదలివేసినా, చిత్రంలో కనిపించే సీతాఫల పుష్పం, అద్భుతమైన ప్రకృతి సౌందర్యం, చిత్రం సౌందర్యపు విలువను ప్రస్ఫుటం చేస్తాయి.

చిత్రంలో గౌతమీపుత్రుడు తల్లి గౌతమికి గౌరవాభినందం చేస్తూ కనిపిస్తాడు.

—:o:—

దేశవ్యాప్తంగా మద్యనిషేధం

మొరార్జీదేశాయ్ విజ్ఞప్తి

ఇండోర్, అక్టోబర్ 4 : గాంధిజీ శతజయంతివాటికి (1969) దేశవ్యాప్తంగా మద్యనిషేధం అమలుచేయాలని, కేంద్ర మాజీ ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడిక్కడ అన్నారు.

మధ్యప్రదేశ్ ద్వితీయ మద్యనిషేధ మహాసభలో ప్రసంగిస్తూ, "అదే మహాత్ముడికి అర్పించదగు కానుక" అన్నారు.

ఈ సమావేశంలో మద్యనిషేధాన్ని దేశవ్యాప్తంగా అమలుచేయాలనే తీర్మానం జరిగింది.

—:o:—

సభలు—సమావేశాలు

9 వ తారీఖున గుంటూరులో కొత్తపేటలోని శ్రీ మద్దిరామకృష్ణ గృహములో మెహర్‌బాబా వస్తును పూర్తిగా సమ్మేళనం జరుగుతుంది. శ్రీ మాజేటి రామమోహనరావు అధ్యక్షత వహిస్తారు. శ్రీయుతులు కె. పి. శర్మ, మద్దిరామకృష్ణ ప్రసంగిస్తారు.

x x x

శ్రీమతి తుమ్మలపల్లి అన్న పూర్ణమ్మ 'స్టూడెంట్సు హోం' స్థాపకుల దివోత్సవం 8 వ తేదీ సాయంత్రం 5 గంటలకు ఏలూరు రోడ్డులో 'శ్రీ హరివిహార్'లో జరుగుతుంది.

x x x

కన్నడసేవా సంఘ 12 వ వార్షికోత్సవం 10 వ తేదీ సాయంత్రం 5—30 గంటలకు శ్రీ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో జరుగుతుంది. సభలో రసయిత శ్రీ ఎ. ఎస్. కృష్ణారావు అధ్యక్షత వహిస్తారు. శ్రీ టి. చౌడయ్య ఫిడేలు కచ్చేరి జరుగుతుంది.

మార్కెటులో విత్తనాల ఉత్పత్తి, నిలవ కేంద్రం

ప్రభుత్వంచే రు 3 లక్షలు మంజూరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 5 : పశ్చిమ గోదావరి జిల్లాలోని మార్కుపేరులో, సాంద్ర వ్యవసాయ పథకం క్రింద ఒక విత్తనాల ఉత్పత్తి, నిలవ, ప్రాసెసింగ్ విభాగాన్ని ఈ ఏడాది స్థాపించాలని ఉద్దేశించబడుతున్నది.

విత్తనాల,ఉత్పత్తి పంపిణీ కార్యక్రమంలోనే ఖరీఫ్ పంట కాలంలో రాబి ధాన్య విత్తనాలనిలవలోనూ, ఈ జిల్లాలోని వ్యవసాయదారులు ఎదుర్కొంటున్న చిక్కులను నివారించటానికి ఈ పథకం ఉద్దేశించబడింది.

విత్తనాలను సరైన పద్ధతిలో ఎండబెట్టి, ప్రాసెస్ చేసి, నిలవ చేయాలని, తద్వారా విత్తనాలు చెడిపోకుండా సంవత్సరం తర్వాతగానైనా మొలకలెత్తే లాగా చూడాలని, ఈ పథకం లక్ష్యిస్తున్నది.

ఈ పథకానికి ప్రభుత్వం మూడు లక్షల రూపాయలు మంజూరు చేసింది.

సాంద్ర వ్యవసాయ పథకం క్రిందనే, తాడేల్లిగూడెంలో ఒక వ్యవసాయ వర్క్‌షాప్ నిర్మాణం పూర్తి అవుతున్నది. ఈఏడాది ఈ వర్క్‌షాప్ పని ప్రారంభించ గలదనుకుంటున్నారు.

ఆధునిక వ్యవసాయిక పని ముట్లను నడగొట్టటంలో, కలపటంలో, వినియోగించటంలో, వృత్తి పని వారలకు, గ్రామసేవకులకు, విస్తరణాధికారులకు శిక్షణ నివ్వాలని కూడా ఉద్దేశించ బడింది.

తాడేల్లిగూడెంలోని వర్క్‌షాప్‌లోనే, సాంద్ర వ్యవసాయ పథకం క్రింద కొనుగోలు చేసిన ట్రాక్టర్లు మరమ్మత్తు వగైరాలు జరుపబడతాయి.

వినియోగంలో ఉన్న వ్యవసాయిక పని ముట్ల సర్వే జరిపించి, అదే రకమైన నాటి ఉత్పత్తి జరిపించాలని కూడా ఉద్దేశించ బడుతున్నది.

* * ఆకాశవాణి * *

[తెలుగులో వార్తలు.
ఉ॥ 7; మ॥ 1.50: సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు: ఉ॥8; మ॥ 1.30: సా॥ 6; రా॥ 9.]

శుక్రవారం; అక్టోబరు 8

హైదరాబాద్-ఎ

405.4 మీ

ఉ : 6.30 సుప్రభాతం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 బృందగానం 7.20 గాంధి మార్గము 7.45 ఖయాల్ 8.15 సంకీర్తనం 8.30 క్లారినెట్ 11.45 మాధ్యమిక పాటశాలలకు

మ : 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి 2.00 చిత్రమ్ 2.20 సితార్.

సా : 5.30 స్థానిక ప్రకటనలు 5.35 సంగీతం 6.00 పద్యపఠనము 6.25 ప్రస్తుతాంశం 6.30 గ్రామీణ రేడియో గోష్ఠి 7.15 విశేషాలు 7.30 బి వరె 9.30 సాహిత్య సందిని 9.45 ఖయాల్ 10.35 జనగణమన.

హైదరాబాద్-బి

కడప : 265.5 మీ
విశాఖపట్నం : 322.6 మీ
సా : 5.30 నుండి రా : 9.30 వరకు

89.42 మీ

ఉ : 6.30 ఎ వరె 8.00 ఎ వరె 11.45 ఎ వరె.

మ : 12.30 ఎ వరె 2.10 వాద్య కదంబం

సా : 5.30 ఎ వరె 7.15 ఎ వరె 7.30 జయభేరి 7.45 కర్నాటక సంగీతం 8.55 ఎ వరె 9.15 ఎ. మృణాలిని 9.45 క్లారినెట్ 10.30 ఎ వరె 10.35 జనగణమన

విజయవాడ

357.1 మీ

ఉ. 6.30 శుభోదయం, 6.45 భక్తి రంజని, 6.55 సూక్తి ముక్తావళి 7.20 గాంధీ మార్గము, 7.45 వయొలిన్: 8.00 వి. వెంధరా దేవి.

మ : 11.45 మాధ్యమిక పాటశాలలకు 12.05 రాష్ట్రగానం 12.15 వార్తలు, వ్యాఖ్యాలు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి.

సా : 5.30 స్థానిక ప్రకటనలు 5.35 హైదరాబాద్‌వరె 6.25 ప్రస్తుతాంశం 6.30 గ్రామీణ రేడియోగోష్ఠి 7.15 కాట్టెన్ రావుతో పరిచయం 7.30 జయ: భేరి 7.45 సంగీతకచేరి 9.30 సాహిత్య సందిని 9.45 గాత్ర సంగీతం 10.35 జనగణమన.

మద్రాస్-ఎ

416.7 మీ

ఉ : 6.00 మంగళగానం 6.05 గాత్ర సంగీతం 6.55 అరుల్‌వాక్కు 7.00 వాద్య సంగీతం 7.15 త. వా 7.30 గాంధి అంజలి 8.15 రాధ, జయలక్ష్మి 9.30 అయగు నేదు సొల్లడా 9.45 గాత్ర సంగీతం 10.30 వివిధభారతి రిలే 11.55 ప్రాంతీయ సెయిదిగల్

మ : 12.00 కార్మికుల కార్యక్రమము 12.30 గాత్ర సంగీతం 1.00 స్త్రీలకు 1.40 వాద్యగోష్ఠి 1.50 గీతమంజరి 2.00 త.వా 2.10 గోటువాద్యం 2.30 వివిధభారతి రిలే.

సా : 5.15 గోటువాద్యం 5.30 వి. అనసూయ 6.00 బి వరె 6.05 ప్రాంతీయ సెయిది

వినాశంనుంచి మానవాళి రక్షణ

భావసమైక్యత అవసరమని రాష్ట్రపతి ఉద్బోధ: అంతర్జాతీయ శాంతికి కృషి చేయాలని విజ్ఞప్తి

ప్రాగ్, అక్టోబరు 6:

అంతర్జాతీయ శాంతికి కృషి చేయవలసిందిగా భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నిన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు. యుద్ధాలను నివారించి శాంతిని సాధించడానికి, పొరుగువారితో సహజీవనంతో మనగలగడానికి అనువైన పరిస్థితులను నెలకొల్పడానికి కృషి చేయాలని కూడా ఆయన కోరారు.

ప్రాగ్ విశ్వవిద్యాలయంలో డాక్టర్ రాధాకృష్ణన్ ఉపన్యసిస్తూ, ప్రతిదినం నూతన జీవనానికి కొత్త అలలను కొనితెస్తుందని అన్నారు. మానవ సమాజాన్ని వినాశంనుంచి పరిరక్షించడానికై అంతర్జాతీయ భావ సమైక్యత అవసరమని ఆయన చెప్పారు.

ఇప్పుడు ప్రజలు ఏ పథాన్ని అనుసరించాలో తెలియక కొట్టుమిట్టాడుతున్నారని, మానవత్వం జాతీయ, అంతర్జాతీయ వ్యవహారాలలో మనలను ముందుకు గొనిపోవాలని ఆయన చెప్పారు.

భారత్ లక్ష్యసాధనలో తోడ్పడుతున్న చెకొస్లొవాకియాను ఆయన అభినందించారు. డాక్టర్ రాధాకృష్ణన్ 18 నిమిషాలపాటు చేసిన ప్రసంగాన్ని చెకొస్లొవాకియా అధ్యక్షుడు ఆంటోనిన్ నోవాట్నీ ప్రభుత్వ ఉన్నతాధికారులు కూడా విన్నారు.

అనంతరం డాక్టర్ రాధాకృష్ణన్ భారత రాయబార కార్యాలయానికి వెళ్లి, 300 మంది భారతీయ విద్యార్థులతో వారి అధ్యయనం, శిక్షణా పద్ధతులను, పరిస్థితులను గురించి చర్చించారు.

ప్రాగ్ భవనంలో అధ్యక్షుడు ఆంటోనీ నోవాట్నీతో రాజకీయ చర్చల అనంతరం నేడు భారత రాష్ట్రపతి రాధాకృష్ణన్ నగరంలో పర్యటించినపుడు ప్రాగ్ వీధులలో బారులుతీర్చి నిలచిన చెక్ ప్రజలు అభినందన వర్షంపర లందజేశారు.

ప్రాగ్‌లోని పెంట్ కాథడ్రల్ చర్చి, చరిత్రాత్మకమైన వాట్లిస్లావ్‌హాల్, జాతీయ రాష్ట్రపతి సందర్శించారు. ఆయన వెంట చెక్ ఉపప్రధాని ఫ్రాంటిసెక్ క్రాజ్‌కోవా ఉన్నతాధికారులు వున్నారు.

భారత్—చెకొస్లొవాకియా సహకారాన్ని గురించి, అంతర్జాతీయ రాజకీయాలను ఉభయ దేశాధినేతలు చర్చించినట్లు వార్తాసంస్థ పేర్కొంది. ఈ [illegible] అధికారిక విందులో [illegible]

కలియుగంలో రావణసంహారం

న్యూఢిల్లీ, అక్టోబరు 6: చీనా క్రమణను ఎదుర్కొనేందుకు పిరికిస్థితిలో భారత సేనలు ఒరిసిన పోరాటం రాష్ట్రపతి రామాయణంలో శ్రీరాముడు జరిపిన యుద్ధం వంటిదని ప్రధాని శాస్త్రి అన్నారు.

ఢిల్లీలోని పార్థ మైదానంలో జరిగిన దసరాఉత్సవాలలో పాల్గొంటూ, ప్రధాని తమ ప్రసంగంలో యిలా అన్నారు:"

"లంకరోని ఒక లంకేశం చేసిన అయినా జయించి అక్రమించుకోవాలని శ్రీరాముడు కోరలేదు. ఆయన శాంతినే వాంఛించాడు. అయినప్పటికీ అన్యాయాన్ని, అధర్మాన్ని నిర్మూలించేందుకై ఆయుధాలు ధరించాడు.

"ఆ విధంగానే ఏరాయి లేఖలోని ఒక అంగుళం భూభాగమయినా భారత దేశానికి అక్కరలేదు. దాని మానవతను రాపాడకూడదని, న్యాయాన్ని నిలబెట్టడానికి, స్వాతంత్ర్యాన్ని పరిరక్షించేందుకు మనం ఎప్పుడూ చేసుకోడము".

పాక్ దాడులవల్ల నిర్వాసితులైన వారి పునరావాసం

రు 10 కోట్ల గ్రాంటుకు పంజాబ్ అభ్యర్థన

చండీగర్, అక్టోబరు 5: గ్రాంట్లరూపంలో 10 కోట్ల రూపాయల సహాయాన్ని అందజేయ వలసిందిగా కేంద్రాన్నికోరుతూ పంజాబు ప్రభుత్వం ప్రధానికి ఒక లేఖ వ్రాసిందని ముఖ్యమంత్రి శ్రీ రాంకిషన్ నేడు పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

ఇటీవలి పోరాటంలో పాకిస్తాన్ విమాన దాడులకు గురైన వారికి పునరావాసం కల్పించేందుకు శత్రువుల ఘాతుకాలవల్ల నిర్వాసితులైన 35 వేల కుటుంబాల పునరావాసానికి యీ మొత్తం అవసరమని ఆయన అన్నారు.

చంద్రుని వైపు లూనా రాకెట్ ప్రయాణం

మాస్కో, అక్టోబర్ 5: రష్యా నిన్న 1506 కిలోగ్రాముల బరువుతో ప్రయోగించిన లూనా—7 రాకెట్ చంద్రుని వైపుగా తన ప్రయాణంకొనసాగిస్తున్నదని మాస్కో రేడియో నేడు తెలిపింది. ఈ పరిశోధన లక్ష్యాలేమిటో ఇంకా తెలియజేయబడలేదు.

గత ఆరు సంవత్సరాలలో చంద్రమండలం లోకి ప్రయోగించబడిన రష్యా ఏడవ లోడ్‌సీ నౌక అయిన లూనా—7 చంద్రుని ఉపరితలంపై రేడియో, తదితర సమాచారాలను విడిచి పెట్టడానికి ప్రయత్నించగలదని విశ్వసించబడుతున్నది. తొలగడ పేసినో రష్యా చేసిన ఇటువంటి ప్రయోగాలు రెండు విఫలమైనవి.

శత్రుబలంతో తూగేట్లయినా రక్షణశక్తి వృద్ధి చేసుకోవాలి

కేంద్రమంత్రి రాంసుభాగ్‌సింగ్ హెచ్చరిక

అమృతసర్, అక్టోబరు 5:

"శత్రుబలాల పరికరాల లెక్కకు సరితూగగలరితలో అవకాశమే అంతకు ఎక్కువగా మన రక్షణ శక్తులను ఏర్పరచుకోవాలని పంజాబ్, రాజస్థాన్ ఎరిజోన్లు ప్రాంతాల సర్వతోముఖ శాసన శైత్వాల సహాయ మంత్రి శ్రీ రామ్‌సుభాగ్ సింగ్ అన్నారు

'పరిహద్దు ప్రాంతాలలో పర్యటన చేసి, పరిశీలించినట్లయితే పాకిస్తాన్ ఎంత ఎక్కువగా, యుద్ధసన్నాహాలు చేసినదో, ఏవిధంగా దీర్ఘకాలిక యుద్ధతంత్రాలను ఉద్యుక్తపరుచునదో గ్రహించగలిగాను" అని శ్రీ రామ్ సుభాగ్‌సింగ్ అన్నారు.

లాహౌర్‌రంగంలో తాను చూసినదాన్ని బట్టి పాకిస్తాన్ కుతంత్రాలు తెలుస్తున్నాయి. వారు తమ శతఘ్నిదళాలను, టాంకులను సరిహద్దు అంతటా ఎంతోకాలంగా మోహరించివున్నారు. "పిల్‌బాక్స్"లు వంటి అవసరమైన యుద్ధ అందదండలు కట్టుకున్నారు. అని శ్రీ రామ్‌సుభాగ్‌సింగ్ వివరించారు.

"ఇక్కడ మనవేపు చూస్తే, పచ్చని పైరులు సేదరపాలిట తిండిసంపదలై అలరారుతూవుంటే, రెండోవేపు పాకిస్తాన్ భూభాగంలో ఎండిపోయిన బంజరుభూములు కనుపడుతున్నాయి. ఇళ్లోగిల్ సంటకాలవను వారు యితరత్రా యుద్ధప్రయోజనాలకు వాడుకున్నారు" అని రైల్వే సహాయమంత్రి చెప్పారు.

గంగానగర్, ఫాజిల్కా, అబోహర్, ఫిరోజ్‌పూర్, హుసైనీవాలా, బార్కి, కేస్కుకరన్ మున్నగు స్థానరాలను శ్రీ సింగ్ సందర్శించారు.

మన సేనల పరాక్రమ గాథలు విన్నప్పుడే ఒళ్లు పులకరిస్తుంది. నిజంగా అక్కడకు వెళ్లి, శత్రు టాంకులు మరుభూమిలావున్న యుద్ధక్షేత్రాన్ని అక్కడ శత్రువులు అదే ట్యమా అన్నంతటి గట్టిగా కట్టుకున్న "పిల్‌బాక్స్"లను చూశాక మనసేనల పరాక్రమం మొక మహాద్భుత మనిపిస్తుంది.

"మన జవాన్‌ల త్యాగశీలం, ధైర్యసాహసాలు అసాధ్యమనుకొన్నదాన్ని సాధించాయి. కాని అంతమాత్రాన మనం ఏమరడానికి వీలులేదు. రక్షణ యత్నాలు కొనసాగుతూ వుండవలసిందే" అని శ్రీ రామ్‌సుభాగ్‌సింగ్ అన్నారు.

తాము వెళ్లిన ప్రతిచోటా జవాన్‌లు ఉత్సాహంగా, కృతనిశ్చయులై, దృఢసంకల్పులై కనిపించారని, అన్నిచోట్ల వారు ఉత్సాహంగా తాము ఎన్నేసి టాంకులను ధ్వంసం చేసిందీ, ఎంతమంది శత్రువులను చంపినదీ వివరంగా చెపుతున్నారని రైల్వే సహాయమంత్రి వివరించారు.

కాల్పుల విరమణ ఒప్పందంపై పాక్‌కు గౌరవం లేదు

పి. సి. సేన్ ప్రకటన

కలకత్తా, అక్టోబరు 5: పదే పదే పాకిస్తాన్ జరుపుతున్న కాల్పుల విరమణ ఉల్లంఘనలను బట్టి చూస్తే కాల్పుల విరమణ ఒప్పందం కేవలం కాగితాల ఒప్పందంలాగా కనబడుతున్నదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ నేటి రాత్రి అన్నారు.

విజయదశమి పందర్భంగా ఆకాశవాణి కలకత్తా కేంద్రంనుండి శ్రీ సేన్ ప్రసంగిస్తూ పాకిస్తాన్ దురాక్రమణను గురించి ప్రస్తావించారు. గత కొద్ది రోజులుగా పాకిస్తాన్ చర్యలను గమనిస్తుంటే ఆ దేశానికి శాంతి కైనా, స్నేహం కైనా నమ్మకం లేదనే పంగతి నుస్పష్టమవుతున్నదని శ్రీ సేన్ అన్నారు.

కాగితాల పై కాల్పులవిరమణకు పాకిస్తాన్ అంగీకరించింది. అయితే ఆ దేశం తన దళాలను మటుకు ఉపసంహరించుకొనలేదు. పైగా యీ ఒప్పందాన్ని అతిక్రమించి అనేక దురాగతాలకు పాల్పడుతున్నది. అని ఆయన తమ ప్రసంగంలో అన్నారు.

—:o:—

శ్రీ హాథీరామ్‌జీ మఠం వ్యవహారాలు

దేవాదాయ శాఖ మంత్రి శ్రీ నరసింహారావు వివరణ

తిరుపతి, అక్టోబర్ 6: "ఇతర సంస్థల వలెగాక మటాలు మత ప్రచారాలకి నిలయాలవంటివి. ఇటీవల అవి సరిగా పని చేయకపోవడమే గాక, కొన్ని అక్రమ నిర్వహణకు కూడా గురి అయ్యాయి. ఈ మఠ, ఆధ్యాత్మిక కేంద్రాలు హరించిపోవడానికి అనువదించరాదు" అని ఆంధ్ర ప్రదేశ్ న్యాయ, ధర్మాదాయశాఖమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ పేర్కొన్నారు.

తిరుపతిలోని శ్రీ హాథీరామ్‌జీ మఠం వ్యవహారాలను గురించి మంత్రి ప్రస్తావించి ఆ మఠంలో సత్వరం సత్పరిపాలన ఏర్పాటు చేయవలసిన అవసరం కలదని అన్నారు. మఠం ఆస్తి పాస్తులను సంరక్షించడం లక్ష్యణ కర్తవ్యమని ఆయన అన్నారు.

ఉత్తర, దక్షిణ భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు విస్తరించియున్న ఈ మఠం ఆస్తుల విషయంలో తాను చర్యలు చేయాల్సామని శ్రీ నరసింహారావు వివరించారు.

ఈ మఠం ఆస్తులు ఒక కర్తవ్య నిర్వహణకు వినియోగించేందుకు ఉద్దేశించబడినవని అయన చెప్పారు. హాథీరామ్‌జీ మఠం పాత తీర్పులను పరిశీలించి, మఠ కర్తవ్యానికి సంబంధించిన నియమాలు పరిశీలించవలసిన అవసరం కలదని అయన వ్యాఖ్యానించారు. ఆ విధులు నిత్యమూ సక్రమంగా నిర్వహించబడేటట్లు, చూడాలన్నారు. మఠం యొక్క మత, సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువ అదు పరిరక్షించవలని అయన పేర్కొన్నారు.

భవిష్యత్తులో మఠం పరిపాలన నిర్వహణను దేవాదాయ చట్టం కిందకు తీసుకు రావడానికి గల అవకాశం గురించి ప్రస్తావించి, సంయుక్త పరిశీలకసంఘం పరిశీలనలో ఉన్న ఈ చట్టంలో, అక్రమ యాజమాన్యాన్ని తొలగించేందుకు అవసరమైన అధికారాలకు వీలు కల్పించబడినదని శ్రీ నరసింహారావు వివరించారు. (స్వ. వి.)

మణిపూర్‌లో నాగ విద్రోహుల చర్యలు

ముఖ్యమంత్రి కోయిరంగ్‌సింగ్ ప్రకటన

ఇంఫాల్, అక్టోబర్ 5: టాంగ్‌ఖాల్ నాగప్రజల రాజకీయసంస్థ అయిన టాంగ్ ఖాన్‌లాంగ్ అధ్యక్షుడు, ఉత్తర బాప్టిస్ట్ సంఘం డైరెక్టర్ అయిన శ్రీ జస్. యార్నాథోను అక్టోబర్ 2 వ తేదీరాత్రి హత్య చేసిన నేరానికి ఖల్వాంగ్ గ్రామంలోని టాంగ్ ఖాన్‌నాగ గ్రామీణులపై 20 వేల రూపాయల జరిమానాను మణిపూర్ ప్రభుత్వం విధించినట్టు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎం. కోయిరంగ్‌సింగ్ నేడు పి. టి. ఐ. విలేఖరికి తెలిపారు.

విద్రోహులను తుడిచిపెట్టివేయడానికై ఖల్వాంగ్ గ్రామంలో మణిపూర్ రైఫిల్ దళాన్ని కాపలా వుంచారు.

మణిపూర్‌లోని అజ్ఞాత నాగవిద్రోహుల కార్యకలాపాలను అరికట్టడానికి చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రధాని శాస్త్రి, దేశీయాంగమంత్రి నందాలకు పెక్కుమంది కొండజాతి నాయకులు టెలిగ్రామ్‌లు పంపినట్టు తెలుస్తున్నది.

"పాక్‌కు కాలువ నీరు సరఫరా చేయలేం"

—రాం కిషన్ ప్రకటన

చండీగర్, అక్టోబరు 5: వ్యవసాయం కొరకు పశ్చిమ పాకిస్తాన్‌కు తమ రాష్ట్రపు కాలువలలోని నీరు సరఫరా చేయటం జరుగదని పంజాబు ముఖ్యమంత్రి శ్రీ రాం కిషన్ అన్నారు.

నేడు అయన పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ, తమ కాలువలలోని నీరు తమ అవసరాలకు సరిపోయినంత వున్నదనీ, సమీపాలు వుండదని తెలియజేశారు.

పశ్చిమ పాకిస్తాన్‌కు 5 వేల క్యూసెక్కుల కాలువనీరు సరఫరా చేయాలని, ఇండస్ నీటిసంపుపు కొరకు అయన ప్రస్తావించి, యీయేడు రాష్ట్రంలో వానలు సరిగా పడనందున పరిస్థితి క్లిష్టంగా వున్నదని అన్నారు. పంజాబురోని వాగులలో నీరు సరిగా ప్రవహించటంలేదు. గతసంవత్సరం కంటే, హార్తాదాంలో 90 అడుగులనీరు తక్కువగా వున్నది.

రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితిని ప్రధానికి సవివరంగా తెలియజేసినదని అయన వివరించారు.

'పాక్ ప్రభుత్వంలో సంఘర్షణ లేదు'

పశ్చిమదేశాల పత్రికలవార్తలపై జుల్. ఎ. భుట్టో ఖండన

రావల్పిండి, అక్టోబర్ 6: పాకిస్తాన్ ప్రభుత్వంలో అంతరంగంగా సంఘర్షణ ఉన్నట్లు పశ్చిమ దేశాల వార్తా పత్రికలు ప్రకటించిన వార్తలను పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ జుల్. ఎ. భుట్టో నిన్న ఖండించారు.

విశ్వసనీయ ప్రాతిపదికపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయవలసిందిగా పాక్ అధ్యక్షుడు కోరాడని, ఈ మార్గంలోనే ప్రభుత్వంలోనిజ్ఞతతోకూడిన అందరిసలహాలను స్వీకరించి సమస్యలపై నిర్ణయాలు తీసుకొనడం జరుగుతున్నదని భుట్టో పేర్కొన్నారు.

టిబెట్ పౌరులకు నిర్బంధంగా గెరిల్లా యుద్ధంలో శిక్షణ

—చైనీస్ పాలకుల చర్య

న్యూఢిల్లీ, అక్టోబరు 6:

18 నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సుగల టిబెట్లందరిని గెరిల్లా యుద్ధంలో శిక్షణ పొందవలసిందిగా చైనా వత్తిడి చేస్తున్నదని దర్శశాలలోని దలైలామా ప్రధాన కార్యాలయంనుంచి వెలువడిన లేఖ తెలుపుతున్నది.

టిబెట్ బుడాపెస్టులు చెరిపిన విషయాలు వెల్లడిస్తూ వెలువడిన ఈ వార్త ప్రకారం ఈ ఏడాది ఫిబ్రవరినుంచి సహిళలతో సహా టిబెట్యన్లందరికు గెరిల్లా యుద్ధంలో శిక్షణ గిరుగు బయలుపెట్టబడ్డ పేర్కొన్నది.

18—45 సంవత్సరాల మధ్య వయస్సుకల ప్రతి టిబెట్ పౌరుడు కూడా ప్రతి సోమవారం, శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంకాలం 4 గంటల వరకు సైనిక శిక్షణ పొందాలని, ఈ రెండు రోజులూ ఆయుధాలూ ఆయుధాలూ ధరించి కార్యాలయాలూ కూడా మూసి వేయబడతాయని టిబెట్ శరణార్థులు తెలియజేశారు. పర్వతారోహణ, తుపాకీ పేల్చడం చేతిబాంబులు విసరడం, స్టైచ్ బాంబులు పంచడం, పీకివేయడం మున్నగునవి ఈ శిక్షణలోని భాగాలు.

ఈ శిక్షణ ప్రారంభానికి ముందు 18 రోజులపాటు భారత వ్యతిరేక ప్రచారం కొనసాగింది. టిబెట్ రాజధాని లాసా నగర వీధులలో ద్వితీయ ప్రపంచ సంగ్రామానికి సంబంధించిన పోస్టర్లను ప్రదర్శిస్తున్నారు.

టూర్పు టిబెట్‌లో చైనీస్ అక్రమణ దారు లతోపోరాటం జరుగుతున్నట్టు నేపాల్‌కు కొత్తగా వస్తున్న టిబెట్ శరణార్థుల ద్వారా తెలియ వస్తున్నది. ఆ ప్రాంతంలో ఖాంబా కొండజాతి వారు పెక్కు రహదార్లను, వంతెనలను, చైనీస్ సైనిక ట్రక్కులను ధ్వంసం చేస్తున్నారు.

ఈ పోరాటం కారణంగా, లాసా నుంచి ఖామ్ బయలు దేరిన పర్యటకులకు, వారి గమ్యస్థానం చేరడానికి చైనీయులు అనుమతి ఇవ్వనందు వల్ల, వారు లాసాకు తిరిగి రావలసి వచ్చింది.

—:o:—

శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

లక్షలాది భక్తులచే సందర్శన

తిరుపతి, అక్టోబరు 6: శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఈ ఏడాది లక్షలాది భక్తులు పోటెలయ్యారు. నిన్న చక్రస్నానం, తిరుమాడ వీధులలో గరుడసేవ, పసంతో వ్యక్తులను లక్షలాదిమంది స్థైగా భక్తులు తిలకించారు. ఉదయంనుంచి రాత్రి 10 గంటలవరకు ధర్మదర్శనం ఏర్పాటు చేశారు. అంతసేపు ధర్మ దర్శనం ఏర్పాటు చేసినా అందరికీ ఈ సమయం సరి పోలేదు.

యాత్రికులతో రాత్రింబవళ్లు వందలాది కారులు, టాక్సీలు, బస్సులు తిరిగినవి.

ఆంధ్ర ప్రదేశ్ న్యాయ, ధర్మాదాయ శాఖమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ధర్మాదాయ శాఖ చేపట్టిన తర్వాత మొదటి సారిగా తిరుమల సందర్శించి బ్రహ్మోత్సవాలకు చేయవలసిన వారు చేసిన ఏర్పాట్లను తిలకించారు. మూడవ తేదీ ఉదయం బారీ, కారు ఏకాన్ని ప్రాంతాన్ని కూడా ఆయన చూశారు.

ప్రస్తుతం ఉన్న రోడ్డులో ప్రమాదాలను నివారించేందుకు రాళపాకల రద్దీ దృష్ట్యా వన్ వే ట్రాఫిక్ ఏర్పాటు చేయాలని స్థానిక నాయకులు శ్రీ ఆర్. నాదమునిరెడ్డి ప్రభృతులు మంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రతినిధులు వ్యక్తపరచిన అభిప్రాయాలతో మంత్రి ఏకీభవించారు. ప్రభుత్వం ఈ విషయం పరిశీలిస్తుందని ఆయన చెప్పారు. యాత్రికులకు తగు విశ్రాంతి, ప్రయాణ సౌకర్యములు ఏర్పాటు చేసేసమస్య పరిష్కారం కాగలదని మంత్రి పత్రికావిలేఖరులకు చెప్పారు. ఇందుకు పథకం తయారు చేస్తామని ఆయన తెల్పారు.

మామూలు రోజులలో సరాసరిని 5 నుంచి 10 వేల మంది, ఉత్సవాల సమయంలో 40 నుంచి 50 వేల మంది యాత్రికులు వస్తున్నారని మంత్రి వివరించారు. (స్వ. వి.)

యుగోస్లావియా నౌక కరాచీలో నిర్బంధం

హైదరాబాద్, అక్టోబరు 5: యుగోస్లావియా నౌక [illegible] కరాచీలో నిర్బంధం చేయబడినట్లు [illegible] ఆ నౌక [illegible] ఆ ప్రదేశ్ ఎమ్మెల్యే [illegible] ప్రదేశ్ [illegible] ఆ నౌక [illegible] ప్రజలు [illegible]

ఆసియాలోని రావణాసురులు

న్యూఢిల్లీ, అక్టోబరు 6: యుద్ధోన్మత్తులనీ, ఆసియాలోని రావణాసురులనీ పేర్కొంటూ నలుగురు అనిరూపా నాయకుల దిష్టిబొమ్మలను ఢిల్లీలో వూరేగిస్తూ తీసుకువెళ్లి యమునా నది తీరంలో పుష్పా గ్రాండ్ బాంబ్ రేవులో నీళ్లలో కలిపి వేశారు.

అనధికార వర్గాలు, ఏ పార్టీకి చెందని వారు జరిపిన యీ పూరేగింపును వేలాది ఢిల్లీ పౌరులు తిలకించారు.

అయూబ్‌ఖాన్, మావోసేటుంగ్, సుకర్నో, హో చీమిన్ దిష్టి బొమ్మలను తయారు చేసి వాటి శిరస్సుపై ఆటంబాంబు బొమ్మలను పెట్టి వీరు యుద్ధోన్మాదులనీ, అసియా రావణాసురులనీ ప్రదర్శకులు వినాదాలుచేశారు.

దసరా ఉత్సవాలలో సాంప్రదాయంగా జరిగే రావణ, కుంభకర్ణ, మేఘనాథ్ (ఇంద్రజిత్‌ల) దహనాల సమయంలోనే ప్రదర్శకులు యీ దిష్టి బొమ్మలను యమునా నదిలో కలిపే ప్రదర్శన ఏర్పాటు చేశారు.

coal—cloth
పండుగకు పసందైన విందు
కాటన్—సింథటిక్ డైడ్ & ప్రింటెడ్ మిల్ క్లాత్—డ్రెస్ మెటీరియల్స్
గ్లామర్ ప్రింట్ మిల్స్, అమ్బుజా మిల్స్, ఇరికాటన్ సూటింగ్స్
మీ హైదరాబాదు షోరూమ్ యీ నెల 10: 17 ఆదివారాలలోనూ తెరుచుకుంటుంది
ధాన్ బిల్డింగ్స్: 175/1, మౌంట్ రోడ్, మద్రాసు-2





పంచాంగం

శ్రీ విశ్వావసువాడు సం. ఆశ్వయుజ శు॥ ద్వాదశి 1965 సం. అక్టోబరు 7 గురువారం గురు॥ ద్వాదశి: వ. 2—56; బహుళ: రా. 2—38; వర్జ్యం: ఉ. 8—14 మొదలు 9—59 వరకు.

10 సం. అక్టోబరు 8 శుక్రవారం శుక్ర॥ త్రయోదశి: సా. 4—34; పూ. భా. వర్జ్యం: ఉ. 9—36 మొదలు 11—20; వరకు.

ఆంధ్రపత్రిక

వ్యవహారాలు

మాదన్న పొనవి యొనరించిన

సమర్థిత యుపీయము తన మనంబునకగు దా లకు నవి సేయుకునికి

మాసు శుభము పరమ ధర్మపథములకెల్లన్. (మహాభారతము)

ప్రభ

పతినిధి అన్నమామ సం. ఆశ్వయుజ శు॥ ద్వాదశి

సంతిష్ఠాపన గురువారం

మలేసియా-పాకిస్తాన్

మలేసియాతో పాకిస్తాన్ త్రెంపులు చేసుకొన్నది. ఈ రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలలో ఏర్పడింది. ఇందులో ఆలక్షణం కన్పిస్తున్నది. వ్యవహారంలో తమను దూరవాలి; లేదా తటస్థంగా ఉండాలి. ఆఇతర దేశం తటస్థంగా ఉంటే చాలదు. పాకిస్తాన్ ప్రభుత్వాన్ని స్వయంగా అప్పుడే అది ఉత్పన్నం అవుతుంది. లేకపోతే ఇట్టి అసహనంతో పాకిస్తాన్ ఇప్పుడు మలేసియాతో సంబంధాలు త్రెంచుకొన్నది. ఇందుకు ఇది ఒక్కటే కాక మరికొన్ని కారణాలు కూడా ఉన్నాయి. మలేసియా ముస్లిం దేశం. ఆ దేశం ఇంకో ముస్లిం దేశాన్ని బలవరచ కోరిన అభిప్రాయం కూడా పాకిస్తాన్‌కు కలిగి ఉంటుంది. పాకిస్తాన్ నాయకులే గాక, పాకిస్తాన్ పత్రికలు కూడా ఇటీవల ఈ తరహాలో అభిప్రాయాన్ని వ్యక్తంచేసి ఉండటం గమనింపదగ్గ విషయం.

ఇందులో మలేసియా-ఇండోనేసియా మూలతగా దా వ్యవహారం కూడా కొంతపనిచేసి ఉండవచ్చు. ఇండోనేసియాలో కమ్యూనిస్టు అంతర్యుద్ధం అంటూ జరుగుతున్నా మలేసియాతో సంబంధాలకు ఉన్న తగా దా మాత్రం వదులుకోలేదు. ఇప్పుడు ఇండోనేసియాలో జనరల్ నసుషియన్ వర్గం బలంగా ఉన్నట్లు ఉంది. ఆయన కూడా ఇటీవల ఇండోనేసియా, మలేసియా తగాదా సాగుతూనే ఉంటుందని ప్రకటించి ఉన్నారు. పైగా ఆయన ఈ వ్యవహారంలో తీవ్రవాది అని కూడా పరిశీలకుల అభిప్రాయం అందువల్ల ఇప్పుడు ఆ దేశంలో ఏ వర్గం పైకి వచ్చిన మలేసియాతో ఈ తెగ తెంపులవలన పాకిస్తాన్ ఇండోనేసియాను బలపర్చుతుందనే భావం ఆవర్గంలో బలపడుతుంది. శ్రీ భుట్టో ఈ తెగ తెంపుల ప్రకటన చేస్తూ మలేసియా ఇండోనేసియా తగాదా విషయం, అందులో తాను నిర్వహించిన భూమిక విషయం ప్రస్తావించడం ఇక్కడి అందు చేతనే గమనార్హం అవుతుంది. ఒక విధంగా ఇది బ్రిటన్‌కు, ఉంటుందని పాకిస్తాన్ ఇప్పుడు మలేసియా పాకిస్తాన్ ఈవిధి చేసింది అనిపిస్తోంది "చైనాతో నేస్తాన్ని" ఇండోనేసియాతో సహకారాన్ని గూర్చి పాకిస్తాన్ తన పద్ధతి మార్చుకుంటుందని ఎవరైనా భావిస్తూ ఉండే పక్షంలో వారికి ఈ తెగ త్రెంపులు ఆ దేశం చేస్తున్న హెచ్చరికగా కన్పిస్తుంది

ఇన్ని కారణాల చేత ఈ తెగ త్రెంపులకు, భద్రతా మండలిలో మలేసియా ప్రతినిధి ప్రసంగము ఉదంతం పట్టి నిమిత్త మాత్రమైనా కారణము అని అసలు కారణాలు పైన పేర్కొన్న విధంగా పేరే ఉన్నాయని అర్థం చేసుకోవలసి వస్తున్నది. భారత దేశంతో యుద్ధం చేసి కూడా దౌత్య సంబంధాలు త్రెంచుకొని పాకిస్తాన్ ఇప్పుడు మలేసియాతో ఒకే అల్పకారణం మీద తెగ తెంపులు చేసుకున్నదంటే అందుకు పైకి కనిపించే కారణం కాక గూఢమైన బలీయమైన కారణాలు ఉండక తీరదన్నది నిర్వివాదమైన విషయం.

—:o:—

తీర రక్షణలో నౌకాదళం సేవ

రక్షణ మంత్రి చవాన్ అభినందన

బొంబాయి, అక్టోబర్ 5: భారత, పాకిస్తాన్ దేశాల మధ్య ఇటీవల చెలరేగిన సంఘర్షణలో, భారత నౌకా దళం 'సమర్థంగా, మనుగుగా' చేసిన సేవను రక్షణ మంత్రి శ్రీ చవాన్ నేడు అభినందించారని తెలిపారు.

నౌకా అధికారులను, సిబ్బందిని ఉద్దేశించి ఆయన నేడిక్కడ ప్రసంగించారు.

సుదీర్ఘమయిన భారత తీర ప్రాంతానికి ముఖ్యమైన పెక్కు ద్వీపాలు, వాణిజ్య నౌకలు, భారత నౌకా దళం రక్షణ కల్పించిందని ఆయన అన్నారు.

బొంబాయి పశ్చిమ అధికారి రియర్ అడ్మిరల్ ఆర్. ఎస్. జేడ్, భారత నౌకా దళం కమాండింగ్ ఆఫీసర్ రియర్ అడ్మిరల్ బి. ఎ. శాంసన్ శ్రీ చవాన్‌కు స్వాగతమిచ్చారు.

—:o:—

చైనా నుంచి దిగుమతులపై నిషేధం

మలేసియా ప్రభుత్వ ఉత్తర్వు

కౌలాలంపూర్, అక్టోబర్ 5—చైనానుంచి నూలు వస్త్రాలు, ఇనుము, ఉక్కుతో తయారైన వస్తువులు, కాగితం వస్తువులు దిగుమతి చేయటాన్ని మలేసియా ప్రభుత్వం నేడు నిషేధించింది.

చైనానుంచి దిగుమతి అయ్యే సౌకరకం వస్తువుల బారినుంచి దేశీయ పరిశ్రమలను కాపాడటమే ఈ నిషేధం లక్ష్యమని మలేసియా వాణిజ్య, పారిశ్రామిక శాఖామంత్రి డాక్టర్ లిమ్ స్వీయున్ చెప్పారు.

—:o:—

జోగ్‌జకార్తా పట్టణం తిరుగుబాటుదార్ల వశం

సింగపూర్, అక్టోబర్ 5—సుమ్యజావాలోని జోగ్‌జగర్తా పట్టణాన్ని తిరుగుబాటుదారులు తిరిగి వశం చేసికొన్నారని జకార్తా రేడియో ప్రకటించింది. ఈ ప్రకటనను మలేసియా రేడియో ప్రసారం చేసింది.

సంహావలోకనం

ఆహార రంగంలో స్వయం సమృద్ధి సాధించవలసిన ఆవశ్యకత

ఇండియా పాకిస్తాన్‌ల మధ్య జరిగిన యుద్ధపరిణామాలకు బొంబాయి నివసించే ప్రజల విశ్రాంతి వంటిది. తర్వాత ఏమిటి జరుగుతుందో చెప్పలేము—అని అనుకున్న ఎంతో మూర్ఖత్వం దృష్ట్యా ఒక కాఫీ హౌటల్ వాగుడు కాయ అన్నారు.

కథ నూటలు అక్షరాలా నిజమే అనిపిస్తాయి భారతదేశ సమస్యలు ఏవిధంగానూ పరిష్కారం కాలేదని రోడ్డు, తరచు అనేవారు. నిజానికి ఆ సమస్యలు యిప్పుడే అరంభమయ్యాయి. కాల్పులు త్వరలో ఏరుల ప్రారంభం కావచ్చు. కనుక దేశం సిద్ధంగా ఉండాలి. ప్రస్తుతం ఫిరంగులు ప్రయోగింపడం పూరికే ఉన్నా, తీవ్రమైన ఆందోళన మాత్రం ఉండనే ఉంది. కనుక దీనికోసం దేశం రాజకీయంగాను, రాజతంత్రరీత్యాను, మానసికంగానూ సిద్ధంగా ఉండాలి. అంతేకాక ప్రస్తుతానికి ఇతర విషయాలను ఉపేక్షించి అయినా, మన ఆహార సమస్యను సంతృప్తిగాను, పూర్తిగాను పరిష్కరించుకోగలిగితే, భవిష్యత్తును మనం ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొనడానికి కీలక మవుతుంది. సైన్యం పొట్టమీద పాకుతూ ముందుకు తరలి వెళ్లుతుందనే పాత సామెత ప్రస్తుత భారతదేశానికి పరికొత్తగా అన్వయించి ప్రత్యేకత సంతరించుకొంది.

ఆహారసమస్య, అమెరికా పి. ఎల్. 480 ఒడంబడిక ప్రకారం సరఫరా చేయబడనున్న గోధుమ విషయమై వాషింగ్టన్‌లో జరుగుతున్న విషయాలనుబట్టి మరింత ప్రాధాన్యం వహించింది. పి. ఎల్. 480 ఒడంబడిక ప్రకారం సరఫరా చేయవలసిన గోధుమను కొద్ది కొద్ది వంతులవారీగా సరఫరా చేయడానికి అమెరికా నిర్ణయించడం కాశ్మీర్ సమస్యను గురించి భారతదేశంపై ఒత్తిడి తేవడం కోసం కాదని న్యూఢిల్లీలోని అధికార ప్రతినిధి అన్నాడు. కృషిభవన్‌కు అమెరికా వ్యవసాయశాఖకు సంబంధబాంధవ్యాలు సౌహార్ద పూర్వకంగా ఉన్నాయని, ఈ కారణంగా, పి. ఎల్. 480 ఒడంబడిక ప్రకారం జరిగే గోధుమల సరఫరాలో ఏలాటి యిబ్బందులూ ఉండవని భారత ప్రభుత్వ వ్యవసాయ మంత్రిత్వశాఖవారు అంటున్నారు. ఈ గొడవంతా మనం యుద్ధార్థమని భావించడానికి అవకాశంలేదు. దీనితోటే ఈ సామెతగా వాటికి ఏదో అర్థం ఉందని అనుకోవాలి. లేకపోతే, ఇవి మనకు అయిష్టమైన వాస్తవ విషయాలను కప్పిపుచ్చడానికి బుద్ధిపూర్వకంగా చేసే వ్యాఖ్యానాలు కావచ్చు.

* * *

పి. ఎల్. 480 ఒడంబడిక ప్రకారం సరఫరాచేసే గోధుమను అమెరికా రాజకీయంగా ఒత్తిడితేయడానికి వినియోగిస్తుందనే భయాందోళనలను కాదని చెప్పలేము. ఈ భయాందోళనలు న్యూఢిల్లీలో ప్రభుత్వ విధానాలు సిద్ధపరచే స్థాయిలోను వ్యాపించాయి. ఈ పరిస్థితికి కారణాలు చాలా ఉన్నాయి.

మొదటి కారణం :— అమెరికా యిదివరకు పి. ఎల్. 480 ఆహారపు ఒడంబడికను రాజకీయ ప్రాబల్యం కోసం వినియోగించిన దాఖలా ఉంది. ఈ ఒడంబడిక కింద అమెరికా ఈజిప్టుకు సరఫరాచేస్తున్న ఆహారధాన్యాలను ఈజిప్టు, కాంగో విప్లవోద్యమాలను బలపరుస్తున్న దనే కోపంతో అకస్మాత్తుగా, నిరంకుశంగా ఆపివేసింది.

రెండవది :—ప్రెసిడెంట్ జాన్సన్ ఉద్రేకస్వభావం గల లెబ్బాస్ పొరుగుదేశపు కోపంతో ఆహారసమస్యను రాజకీయాలతో ముడిపెట్టరాదనే సున్నితత్వం ఏమీ లేకుండా చర్య తీసుకోవచ్చు. ప్రెసిడెంట్ జాన్సన్ ఇటీవల తన సన్నిహిత వర్గంలో భారతదేశం అమెరికా గోధుమలపై ఆధారపడి ఉన్నదన్న విషయమై అభిప్రాయాలు దౌత్య వర్గాలలో వ్యాపించాయి.

మూడవ కారణం :—అమోఘా యిదే చాల ముఖ్యమైంది. కాశ్మీర్ రాజ్యాంగ ప్రతిపత్తిలో మార్పు రావాలని పాకిస్తాన్ చేసే వాదాన్ని అమెరికా బలపరచడం ఇంకా మానుకోలేదు. భారతప్రభుత్వం న్యూఢిల్లీలోను, న్యూయార్కులోను నిర్మాణమాటంగా చెప్పినదానినిబట్టి ఐక్యరాజ్యసమితిలో అమెరికా రాయబారి శ్రీ గోల్డ్‌బర్గ్ కాశ్మీర్‌లో ప్లెబిసైట్ కేసులు మానుకున్నాడు. కాని, కాశ్మీర్ సమస్యను రాజకీయంగా తేల్చాలనే అమెరికా పట్టుదల మాత్రం ఉండనే ఉంది. చైనా, పాకిస్తాన్‌లు బహిరంగంగా ఒక్కటి కావడం కూడా అమెరికాకు కనువిప్పు కలిగించలేదు. ఈ పరిస్థితి ఉన్నంతవరకు పి. ఎల్. 480 ఆహారధాన్యాల సరఫరాను ఈ ప్రాంతంలో అమెరికా తన రాజకీయోద్దేశాలను సాధించుకొనడానికి వినియోగించుకొనే ప్రమాదం లేకపోలేదు.

పి. ఎల్. 480 గోధుమ సరఫరా రాజకీయపు ఒత్తిడికి కీలకమని కొందరు అమెరికనులు అతిశయోక్తులు పలకడానికి కారణం భారతదేశం అమెరికా ఆహారధాన్యాల సరఫరాపై ఆధారపడి ఉన్నట్లు కనిపించడమే. అమెరికా నుంచి భారతదేశానికి సరఫరా అయ్యే గోధుమ మొత్తం అమెరికా గోధుమ పంటలో నాలుగోవంతని, భారతదేశం వాడే గోధుమలో 40 వంతులని చెప్పడానికి న్యూఢిల్లీలోని అమెరికా దౌత్య కార్యాలయం వారు సిగ్గుపడడంలేదు.

* * *

కనుక భారతదేశం ఇంత గర్వంగా ఆహారం కోసం ఇతర దేశాలపై ఆధారపడడం మానుకోవాలి. యుద్ధరంగంలో స్వశక్తిపై ఆధారపడినట్లే, ఆహారరంగంలోను ఏదో ఒక విధంగా స్వశక్తిపై ఆధారపడాలి.

ఇంతమాత్రాన మనం వెంటనే పి. ఎల్. 480 గోధుమ సరఫరా ఆపివేయడానికి వీలుపడదు. ఈ ఒడంబడికను ఆపివేయించాలని అనడంకూడా. కాని, రెండు దేశాలు మాత్రం పిలవబడకుండా జరగాలి. మొదటిది—గోధుమతోత్పత్తి పెరుగుదల అయితే అపారధాన్యాలు సంపేటట్లయితే, స్వావలంబి. అయితే ఏ పరిస్థితిలోను విదేశీ ఆహార సరఫరా మలుపుపిథంగా వినియోగపడడానికి సాధనం కాకూడదని మనం అమెరికాకు, ప్రపంచానికి స్పష్టపరచాలి. రెండవది :— ఈ దృఢనిశ్చయం పి. ఎల్. 480 ఒడంబడిక ప్రకారం ఆహార సరఫరాలు అకస్మాత్తుగా ఆగిపోయినా తగు చర్య తీసుకోనేట్టు ఉండాలి. ప్రభుత్వ వర్గంలో ఏలాటి అందోళన కలుగకుండా చూడాలి.

ఈ చర్య ఎలాటిదో చెప్పడానికి ముందు, పి. ఎల్. 480 సరఫరాలు రాజకీయ కారణాలకు వినియోగపడే ప్రమాదం తక్షణ్మాత్రమైనా లేకపోయినా, సాధ్యమైనంత త్వరలో ఈ సరఫరాలను ఆపివేయడానికి ఆగినన్ని కారణాలుండాలి. విదేశీ ఆహార దిగుమతులపై కాలపరిమితి లేకుండా ఒక దేశం ఆధారపడి ఉండడం, అవిటివాడు, ఊతకోలపై నడిచినట్లే ఉంటుంది. అంతేకాక పి. ఎల్. 480 గోధుమల అమ్మకంవల్ల లభించే రూపాయలు ప్రణాళికలకు వినియోగపడుతుంది. కేంద్ర ప్రభుత్వం తగినంతగా సరఫరా చేయబడుతుందని ముఖ్యమంత్రులు అనుమానించారు. కలకత్తాలో రేషనింగ్ విజయవంతం కావడం ముఖ్యమంత్రులకు సరైన సమాధానం.

రేషనింగ్ అనగానే నిర్బంధపు ధాన్య సేకరణ జరగవలసి ఉంటుంది, రాజకీయంగా ఒడంబడులైన డైస్ మిల్లర్లపై ఒక రకమైన అదుపు వంటిది కావలదని భయంతో కొన్ని మిగులు రాష్ట్రాలు రేషనింగ్‌ను ప్రతిఘటించాయి.

ఇటీవల జరిగిన సంఘటనలవల్ల దేశమంతటా నవ చైతన్యం వ్యాపించింది. ఈ దృష్టితో చెప్పబడిన రాష్ట్రాలు క్రమ క్షీణతో నుండుకు లాగడానికి అవకాశముంది. భారత దేశ రక్షణకోసం, పనుగడకోసం, ఆత్మగౌరవంకోసం దేశ ప్రజలు ఏలాటి త్యాగానికైనా, ఏ మన్నుకు వదులుకోడానికైనా లాభనష్టాలు చిన్నబోతేనే, త్యాగం కూడా అందరూ సమానంగా చేసేటట్లయితే లంగీకరిస్తారనడానికి లగిన కారణా లున్నాయి.

దేనికైనా "ఓడములు భగించాలి" అనే మాట ప్రస్తుతం ఎక్కువగా వినిపిస్తున్నది. భక్షణ ధాన్యాలకు మారు బంగాళా దుంపలు, కూరగాయలు, మాంసం, ఇతర పదార్థాలు స్వీకరించాలని పూర్వం అంటే జనం చిరదించుకొనేవారు. కాని, ఇప్పుడు చిరదించుకోవడంలేదు పరికదా, పర్తిస్తున్నారు. ఇనుము ఎర్రగా కాగినప్పుడే దెబ్బ వేసి వంచుకోవాలన్న సామెతగా, ప్రభుత్వం ఈ సమయంలోనే వివేకంతో ప్రవర్తించాలి. ప్రస్తుత ప్రజా వైఖరి, ఉత్సాహం అణగిపోవడానికి అవకాశమిస్తే, ఆహార సమస్యం పరిష్కరించుకొనడానికి దేశానికి కలిగిన కడపటి అవకాశం చేజారిపోతుంది.

(స్టేట్స్‌మన్ సౌజన్యంతో)

శ్రీ ఇంద్ర మల్ హోత్రా

ఇండోనేసియా అంతర్యుద్ధంలో చైనా ప్రచ్ఛన్నహస్తం

ఇండోనేసియాలో అధికారం హస్తగతం చేసుకోవడానికి ఇండోనేసియా కమ్యూనిస్టు పార్టీ చేసిన ప్రయత్నానికి కమ్యూనిస్టు చైనా సంపూర్ణ సహకారం, విశ్వసనీయమైన వార్తలందు తెలియనున్నవి.

ఇండోనేసియా అధ్యక్షుడు అంతర్యుద్ధ అరంభదశలో వున్నదా? అనే భయాందోళనలు చెలరేగుతున్నవి. అధ్యక్షుడు సుకర్నో "మూత్రపిండాల వ్యాధితో" క్లిష్టదశలో వుండగా కమ్యూనిస్టుచైనా చికిత్స చేసిన సమయంలో ఇండోనేసియా కమ్యూనిస్టు పార్టీ నాయకులు తమ స్థానాలను ఏర్పరచుకున్నారు. ఈ కమ్యూనిస్టుపార్టీకి చెందిన 30 లక్షలమంది సభ్యులకు రైతులు, కార్మిక సంఘాల మద్దతు వున్నది. ఈ అండతో తనకు 1,50,00,000 మందిపై అధిపత్యం వున్నట్టు కమ్యూనిస్టు నాయకుడు ఐదిత్ చెబుతూవచ్చాడు.

అయితే ఈఏడాది ఆరంభంలో మలేసియాతో సంఘర్షణలో తోడ్పాటుకు రైతులుఆయుధాలు పొందేటట్టు సుకర్నోను సమ్మతింప చేయడంలో ఐదిత్ విఫలుడయ్యాడు.

ఇండోనేసియా సాయుధ దళాలలో చిన్న హోదాలలో కమ్యూనిస్టులు చొచ్చుకొని వస్తున్న సంఘటనలతో అసంతృప్తికరంగా వున్న సైన్యాధికారులు ఐదిత్‌ను అనుమానించి, అతని పథకం స్వీకరణకు వ్యతిరేకించారు.

సుకర్నో ఇంతవరకు ఈ వివాదాస్పదమైన శక్తులను కూడ గట్టుకుంటూ వచ్చారు. చైనా పార్టీ, కమ్యూనిస్టు పార్టీలకు వెలుపల వున్న అతి పెద్ద పార్టీగా పేరుగడుస్తున్న తమ పార్టీని అచ్చాదనం చేసేందుకు కమ్యూనిస్టులు నేషనలిస్టుల విజ్ఞప్తిని వాడుకున్నారు.

అధ్యక్షుడు సుకర్నో తీవ్ర అస్వస్థులుగా వున్నారని, గురువారంనాడు కమ్యూనిస్టుల విస్తృతాన్ని అణచివేసిన కమ్యూనిస్టు వ్యతిరేక సైనిక పాలకుల అధీనంలో వున్నారని తెలుస్తున్నది. సుకర్నోను చికిత్స చేస్తున్న పెకింగ్ వైద్యులు 65 సంవత్సరాల వృద్ధాప్యంలో గల సుకర్నోకు వ్యాధి బాగా ముదిరిపోయిన దని, ఆయన మరణించవచ్చునని కూడా ఇండోనేసియా కమ్యూనిస్టు నాయకులను గతవారంలో హెచ్చరించారు.

అధ్యక్షుడు సుకర్నో వాణిగా ప్రసారం చేయబడిన రెండు ప్రసంగాలలోను సుకర్నో మాటలు చాల నీరసంగా, తడబడుతూ విని పించడంతో, అయన తీవ్ర అస్వస్థులై వుండడంగాని, లేదా ప్రస్తుతం పాలనలో వున్న సైనికమండలి వత్తిడికి గురి అయి వుండడంకాని జరగవచ్చునే అనుమానం ప్రబలుతున్నది. సుకర్నో ఇంకా ఇండోనేసియా నాయకుడుగానే వున్నాడని, మలేసియాతో సంఘర్షణ కొనసాగగలదని జకార్తా రేడియో ప్రత్యేక ప్రసారంలో పేర్కొనబడింది.

సుకర్నో పదవీచ్యుతుడైన పక్షంలో గెరిల్లా యుద్ధతంత్ర నిపుణుడైన జనరల్ అబ్దుల్ హారిస్ నాసిషన్ అధికారంలోకి రావచ్చునని భావించబడుతున్నది.

జనరల్ నాసిషన్ సుకర్నోను బలపరుస్తున్న 47 సంవత్సరాల ముస్లిం. అయిదు సంవత్సరాలక్రితం ఈయన జకార్తాకు, రష్యా ఆయుధ విక్రయంపై మంతనాలు జరిపాడు. అమెరికా, బ్రిటిష్ స్థావరాలు ఆసియానుంచి వైదొలగాలనే పట్టుదలకలవాడు. మలేసియాతో సంఘర్షణను ఆయన గట్టిగా సమర్థించాడు.

మలయాతోసహా విశాల ఇండోనేసియా ఏర్పాటు కావాలన్న సుకర్నో వాంఛతో నాసిషన్ ఏకీభవించాడు. 13 ఏండ్ల క్రితం ఆయన డాక్టర్ సుకర్నోచేత కొన్ని సంస్కరణలు అమలుజరిపేటట్టు చేయడానికి యత్నించినప్పుడు ఉన్నత సైనికపదవినుంచి పస్పెండ్ చేయబడ్డాడు. ఇటీవలనే మళ్లీ సుకర్నో అయనను పిలిచి సాయుధ దళాల పర్యవేక్షణాధికారం అప్పగించాడు.

ఇప్పుడు జనరల్ నాసిషన్ జాడ తెలియడంలేదు. అతనిలాగా మొదలు సమీప నిన్నటివరకు స్థానిక విన్నసమందిలో సూచించబడిన డాక్టర్ సుబాంద్రియో కూడా అయిపు లేదు. అధ్యక్షుడు సుకర్నో విప్లవం జరిగిన రోజుఅర్ధరాత్రి హెలికాప్టర్‌లో జకార్తా నుంచి 40 మైళ్ల దూరంలోగల బోగర్ వెళ్లి పోయినట్టు తెలియవచ్చింది.

ఓపెన్‌లయాతోసహా కొంతమంది కమ్యూనిస్టు వ్యతిరేకులైన సైన్యాధికారులను వినాశంచేసే చర్యను సుకర్నో రహస్యంగా సమర్థించి వుండవచ్చునని కూడా కొందరు పరిశీలకులు అనుమానిస్తున్నారు.

ప్రతిక్షణ వర్గాలు రెండూ జావాలోని వివిధ ప్రాంతాలలో తమ శక్తులను సమీకరించుకొంటున్నట్టు జకార్తానుంచి వచ్చిన వార్తలు తెలుపుతున్నవి. ప్రభుత్వానికి విధేయులై వుండవలసిందని ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ, ప్రస్తుతం పాలనలోవున్న సైనికమండలి అధికారులు రేడియో ప్రసారాలు ప్రారంభించారు.

జకార్తా రేడియోనుంచి ప్రసారమైన సుకర్నో ప్రసంగంలో ప్రస్తుత రాజకీయ సమస్యలను గురించిన ప్రస్తావన మాత్రమే చేయబడింది. అయినా, అధ్యక్షుని అంగరక్షకదళం అధిపతి అయిన ఉటాంగ్‌ను తమ కీలుబొమ్మగా చేసుకొని కమ్యూనిస్టులు పన్నిన కుట్రయే విప్లవమండలి అపదానికి తమవద్ద ప్రత్యక్ష సాక్ష్యముస్నట్లు సైన్యాధికారులు ప్రకటించారు.

"కర్నల్ ఉటాంగ్ దేశభక్తి ప్రవర్తితమైన, విప్లవ చర్యకు" నాయకత్వం వూనినట్టు కమ్యూనిస్టు పార్టీకి చెందిన "హరియన్ రాక్‌జాత్" పత్రిక సంపాదకీయంలో వ్రాసిన అనంతరం కమ్యూనిస్టుపత్రిక లన్నింటిని కొత్త సైనికాధికార వర్గం నిషేధించింది.

సుకర్నో తన ప్రసంగాలలో కమ్యూనిస్టుల చర్యలను ఎందుకు ఖండించలేదో తెలియడం లేదు. సుకర్నో ఖైదులో వున్నాడని, మరోరోజు కమ్యూనిస్టులు గెలిచే అవకాశం లేక పోలేదని కూడా ఆయనకు తెలుసునని పరిశీలకులు కొందరు వూహాగానాలు చేస్తున్నారు. కమ్యూనిస్టులు అధికారంలోకి రావడానికి ఆయన ఉటాంగ్‌తో కుట్రపన్నాడన్నది మరొకరి వాదం.

ఐక్యరాజ్య సమితిలో చైనాకు సభ్యత్వం ఇవ్వనిపక్షంలో పోటీపమితికి వాందిగా వచ్చే ఏడాది నూతన శక్తుల మహాసభ ఏర్పాటుకు అసెంబ్లీహాలు నిర్మాణంకోసం కమ్యూనిస్టు చైనానుంచి వస్తువులు సంపబడిన నౌకల ద్వారా తెలికరకం ఆయుధాలను తిరుగుబాటుదారులు సంపాదించారని ఒక వార్త వచ్చినట్టు జకార్తా సైనికమండలి ప్రకటించింది.

పాకిస్తాన్‌కు ఇరాన్ నౌకల సహాయం

కైరో, అక్టోబరు 5 : భారత యుద్ధ నౌక నొకదానిని ముంచివేయాలని పాకిస్తాన్ నౌకాదళం చేసిన యత్నంలో రెండు ఇరానియన్ నౌకలు తోడ్పడ్డాయని తెలుస్తున్నది.

ఈ ప్రయత్నాన్ని కాల్పుల విరమణ ఒప్పందానికి ముందే పాకిస్తాన్ చేసిందనీ, పాకిస్తాన్ నుండి కైరోవచ్చిన పాశ్చాత్య పత్రికా విలేకరులు తెలియజేశారు.

భారత యుద్ధనౌక నొకదానిని ముంచివేసినట్లు పాకిస్తాన్ చేసిన ప్రకటనను భారత దేశం ఖండించింది.

ఈ పోరాటంలో దెబ్బతన్న ఇరాన్ నౌకలు రిపేరీలకోసరం కరాచీరేవులోనే వున్నాయని తెలుస్తున్నది.

** ఈ వారం **

మాసం వ్యవహారాలు అక్టోబరు 7 గురువారం సాయంత్రం 4—31 గంటలవరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది. 8 శుక్రవారం సాయంత్రం 6—4 గంటలవరకు తిథి మంచిది. తరువాత మంచిది కాదు. ప్రయాణాలకు అక్టోబరు 7 గురువారం సాయంత్రం 4—31 గంటలవరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం సామాన్యం (వజ్రయోగం మంచిదికాదు) 8 శుక్రవారం సాయంత్రం 6—4 గంటలవరకు తిథిమంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిదికాదు (ధ్వాంక్షయోగం మంచిదికాదు) (వజ్రయోగము, దుర్ముహూర్తము గమనించవలెను)

7 10 1965 గురువారం

శక సం 1887 ఆశ్వయుజ మాసం 15

మేషం

రావలసిన డబ్బు సమయానికి అందడంవలన అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. ఉద్యోగంలో మిత్రులకు ఉపకారం చేయడానికి అవకాశం లభిస్తుంది. ప్రయాణాలు అంతగా ఫలించకపోవచ్చును. భరణి నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాల అవసరం.

వృషభం

వ్యాపారంలో మీకు ముమ్మడుగు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు. వృత్తిలో కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని నమ్మించి మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. దైవకార్యాలు నెరవేరుతాయి. కృత్తికా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే అనుకూలంగా ఉంటుంది.

మిథునం

ఈ దినం మీరు ఘన విజయాల్ని యేమీ సాధించలేకపోయినా, వృత్తి వ్యాపారాల్లో ఇదివరకు యేర్పడిన చికాకులు తొలగిపోవడంవలన ఈ దినం సంతృప్తికరంగానే ఉంటుంది. పాటి వారిలో గౌరవం బాగా ఉంటుంది. ఆర్ద్రా నక్షత్ర జాతకులకు మాత్రం అంత అనుకూలంగా ఉండదు.

కర్కాటకం

వ్యాపారంలో ప్రయోజనంకంటే ప్రయాస అధికంగా ఉంటుంది. వృత్తిలో మీ తాలూకు మనుష్యులు పోయే ప్రమాదం ఉంది. ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఆశ్లేషా నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

సింహం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. ఉద్యోగంలో మీ అభిప్రాయాలను అధికారులు అమోదిస్తారు. శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధించగలరు. సజ్జన సాంగత్యం లభిస్తుంది. మఘా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే అనుకూలంగా ఉంటుంది.

కన్య

ఆదాయం బాగానే ఉన్నా, వస్తులో ఏ కి వారితో భేదాభిప్రాయాలు రాగం మూలం ఉన్నాయి. సమయంలో కూడిన వ్యవహారం కూడా కొంచెం లభిస్తాయి. కుటుంబ వ్యవహారాల్లో కష్టభారం పెరుగుతుంది. పర్తి నక్షత్ర జాతకుల జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

తుల

వ్యాపారంలో మీరు ఇచ్చినవర్గం ప్రారంభించిన వ్యవహారాలను ఇప్పుడు పూర్తి చేయడంవల్ల ఆదాయం బాగా ఉంటుంది. స్థిరాస్తి వ్యవహారాలు మాత్రం అంత అనుకూలంగా ఉండవు. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. స్వాతి నక్షత్ర జాతకులకు మాత్రంలంత అనుకూలంగా ఉంటుంది.

వృశ్చికం

వృత్తి వ్యాపారాల్లో మీ కంటే పెద్దలు కూడా మీ సహకారాన్ని కోరవలసిన పరిస్థితి యేర్పడుతుంది. అర్థిక వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. బంధువులకు సహాయం చేస్తారు. కళాకారులకు మంచి సమయం. జ్యేష్ఠా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

ధనుస్సు

భారీ యెత్తున చేసే వ్యాపారాల్లో అనుకూలమైన వార్తలను వింటారు. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలను పూర్తిగా నెరవేరేవరకు నమ్మడానికి అవకాశంలేదు. అర్థిక వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. మూలా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే అనుకూలంగా ఉంటుంది.

మకరం

వృత్తిలో మీ మంచితనాన్ని కొంతమంది వ్యక్తులు తమ స్వార్థానికి వినియోగించుకొనడానికి ప్రయత్నిస్తారు. (ప్రయాణాల్లో ప్రయోజనంకంటే ప్రయాస అధికంగా ఉంటుంది, కుటుంబ సంతోషం లభిస్తుంది. ఉత్తరాషాఢ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే అనుకూలంగా ఉంటుంది.

కుంభం

ఆదాయం సామాన్యంగానే ఉన్నా అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రాబల్యాలు మాత్రం బాగా ఉంటాయి. నూతన వ్యవహారాలు కొంచెం శ్రమమీద ఫలిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణించగలదు. శతభిషానక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మీనం

ఈ దినం కూడా అనుకూలంగా ఉంటుందని ఆశించడానికి అవకాశంలేదు. లాభంరాలసిన వ్యవహారాల్లోనే నష్టం వచ్చే పరిస్థితి యేర్పడుతుంది. సహనముతో కూడిన పనుల్లో జోక్యం చేసికొనడం తగదు. రేవతి నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

—వ హేమ్

లేఖలు

సర్కార్ ఎక్స్‌ప్రెస్ చీరాలలో ఆపాలి

ఆర్యా,

దక్షిణరైల్వేవారు క్రొత్తగా ప్రవేశపెట్టిన మద్రాసు—కాకినాడ సర్కార్ ఎక్స్‌ప్రెస్ (ప్రముఖ వ్యాపార కేంద్రము, కూడలియైన చీరాలలో ఆపకుండానే దాని వేళలు నిర్ణయించి యున్నార

భారత పాక్ సంఘర్షణ

చైనా జోక్యంపై మలేసియా విమర్శ

న్యూయార్క్, అక్టోబర్ 6 : భారత, పాకిస్తాన్ సంఘర్షణ—ద్వైపాక్షికంగా పరిష్కారం కావాలని తమదేశం అభిలషిస్తోందని మలేసియా ఆంతరంగిక మంత్రి ఇస్మాయిల్ బిన్‌దాహ్ అబ్దుల్ రహమాన్ సమితి సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు. తమ దేశంతో దౌత్యసంబంధాలను పాకిస్తాన్ త్రెంచుకొన్నట్లు తెలిసిన అనంతరం రాయన మాట్లాడారు.

ఆఫ్రికా, ఆసియా దేశాల వ్యవహారాలలో—ముఖ్యంగా ఇండోనేసియా—మలేసియా వివాదంలో— చైనా జోక్యాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు.

ఇండోనేసియాతో నెలకొన్న వివాదంలో అవసరం లేకపోయినా తమ రక్తాన్ని ధారపోస్తున్నట్లు మలేసియా మంత్రి అన్నారు.

ఇతర దేశాల వ్యవహారాలలో ఎవరూ జోక్యం చేసికోరాదన్న సోవియట్ ప్రతిపాదనను తాము సమర్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఇక మలేసియాను మిత్రదేశంగా పరిగణించకపోవడం అన్నది ఒక్క పాకిస్తాన్‌కే చెల్లిందని తమ ప్రభుత్వ అభిప్రాయమని మలేసియా ప్రతినిధి అన్నారు. అయితే, ఆసియాలో శాంతిస్థాపన దృష్ట్యా, యీ

(మిగతా 6 వ పేజీలో)

పాక్ కొత్త ఎత్తు

(1 వ పేజీ తరువాయి)

వర్గాలు సూచించినట్లు ఢిల్లీలోని న్యూట్రాల్ దేశాల ప్రతినిధి తెలియజేశారు. నాలుగు రాజ్యాల ఉపసంఘం ఏర్పడాలని కొంతకాలం క్రితం సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ప్రతిపాదించారు.

సోవియట్ యూనియన్‌తో కలిసి పని చేయటానికి ఉత్సాహం చూపిస్తున్న అమెరికా భారతదేశపు ప్రతిపాదనకు సముఖత చూపగలదని భావిస్తున్నారు.

అయితే యీ ప్రతిపాదనకు పాకిస్తాన్ అంగీకరించటం అనుమానాస్పదమే.



మన విమానాలు నిత్యజాగరూకంగా పంజాబులో గస్తీలు తిరుగుతున్నాయి. చిత్రంలో రెండు 'నాట్' గస్తీ విమానాలను చూడవచ్చు.

కమ్యూనిస్టులపై ఇండోనేసియన్ల ఆగ్రహావేశాలు

సింగపూర్, అక్టోబరు 6 :

ప్రభుత్వాన్ని కూలదోయటానికి ఇండోనేసియాలో కమ్యూనిస్టులు జరిపిన కుట్ర విఫలమైనప్పటినుండీ అతివాదిష్టంగా వుంటున్న ఆ పార్టీని రద్దుచేయాలనే అభిప్రాయం దేశంలో బలపడుతున్నది.

కమ్యూనిస్టులు వారి అనుకూలురు సెప్టెంబర్ 30 వ తేదీని జరిగిన తిరుగుబాటులో ఆరుగురు ఉన్నత సైనికాధికారులను వధించినందుకు వారి పై పగతీర్చుకోవాలనే భావం కూడా ఇండోనేసియాలో క్షణక్షణానికి బలపడుతున్నది.

తిరుగుబాటు జరిపిన వారిపై అతి కఠిన చర్యలు తీసుకోవాలనీ కమ్యూనిస్టు పార్టీని రద్దుచేయాలనీ ఇండోనేసియాలోని అనేక సంస్థలు, పలు వర్గాలు, అధ్యక్షుడు సుకర్నోకు విజ్ఞప్తి చేశారు. ఈ విధంగా విజ్ఞప్తి చేసిన వారిలో 'ముస్లిం యూత్ మూమెంట్' ఇండోనేసియన్ పాట్రియాటిక్ యూత్' అనేక యితర ముస్లిమేతర సంస్థలు, జాతీయ సంస్థలు ఉన్నాయి.

జాతీయవాదులు, మతవాదులు, కమ్యూనిస్టుల మధ్య సామరస్యాన్ని సాధించేందుకు యింతవరకు శ్రీ సుకర్నో ఒక ప్రత్యేక విధానాన్ని అనుసరిస్తున్నారు. ఈ పరిస్థితితో గతవారం జరిగిన రక్తపాతపు విప్లవం చూసి యీ దేశంలోని కమ్యూనిస్టులకాని యితర వర్గాలు చెల్లబోయాయి.

కమ్యూనిస్టుల పట్ల, అధ్యక్షుడి పట్ల సర్వత్రా అసంతృప్తి పెరిగింది. చనిపోయిన అయిదుగురు ఉన్నత సేనానులు, ఒక లెఫ్టినెంట్ మృతదేహాలు దొరికినప్పుడు ప్రజలలో విచారం పెల్లుబికింది.

చనిపోయిన సైనికాధికారుల మృతదేహాలను పూర్తి సైనిక మర్యాదలతో కాలిబాటాలోని వీరుల సమాధి ప్రదేశంలో అంత్యక్రియలు జరిగాయి.

కమ్యూనిస్టులను తుడిచిపెట్టే కార్యక్రమం ఇండోనేసియాలో అప్పుడే ప్రారంభమైందని, ఇప్పటికే 200 మందిని అరెస్టు చేశారని మలేసియా రేడియో ప్రసారం చేసింది.

జకార్తా, అక్టోబర్ 6—కమ్యూనిస్టు యువజన (ఫ్రంట్‌కు చెందిన, సైనిక శిక్షణ పొందిన 2,000 మందిని ప్రభుత్వ సైన్యం పట్టుకున్నదని, విశ్వసనీయ వర్గాలవారు చెప్పారు.

కచ్ ట్రిబ్యునల్ లో లంక న్యాయమూర్తి

భారత్ ప్రతిపాదన : పాకిస్తాన్ తిరస్కృతి

న్యూఢిల్లీ, అక్టోబర్ 6—కచ్ సరిహద్దు వివాదాన్ని పరిశీలించి, పరిష్కరించవలసికిగాను ఏర్పాటు చేయదలచిన అంతర్జాతీయ ట్రిబ్యునల్ అధినేతగా సింహళ న్యాయమూర్తిని ఒకరిని నియమించాలన్న భారత్ ప్రతిపాదనను పాకిస్తాన్ దాదాపు త్రోసివుచ్చింది.

కచ్ ఒప్పందంలో పేర్కొన్న ప్రకారం ట్రిబ్యునల్ సభ్యుల నియామకం సమస్యను తాము సమితి ప్రధాన కార్యదర్శికి నివేదించినట్లు పాకిస్తాన్ బ్రిటన్‌కు వర్తమానం పంపినట్లు తెలియవచ్చింది.

సమితి పరిశీలకుల బృందం ఖర్చులు

తనకు నిమిత్తం లేదని ఢిల్లీ స్పష్టీకరణ

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 6 :

భారత ఉపఖండానికి కొత్తగా పరిశీలకుల బృందాన్ని పంపడంవల్ల సమితికయ్యే ఖర్చులను భరించే విషయమై భారత దేశం తన షరతులను నేడు సమితికి తెలియజేసింది.

ఈ విషయమై భారత్ తన వైఖరిని సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు బహిరంగా మూడవసారి తెలియజేసింది. అయితే సమితిలోని భారత శాశ్వత ప్రతినిధి శ్రీ జి. పార్థసారథి నేడు ఒక లేఖ రూపంలో ఈ సంగతి మళ్లీ తెలియజేశారు. ఈ లేఖను భద్రతామండలి పత్రంగా ప్రచురిస్తారు.

సమితి భారత ఉప ఖండానికి కొత్తగా పంపుతున్న పరిశీలకుల బృందానికయ్యే ఖర్చులను "దురాక్రమణను లోనైన దేశంగా" భారత్ భరించవలసిన పనిలేదని శ్రీ పార్థసారథి ఈ లేఖలోస్పష్టం చేశారు.

శ్రీ పార్థసారథి తమ లేఖలో ఇలా పేర్కొన్నారు :

"భారత—పాకిస్తాన్ సరిహద్దులలోను, జమ్మూ—కాశ్మీర్ యుద్ధవిరమణరేఖ పొడవునా, కొత్తగా పరిశీలక బృందాల ఏర్పాటుకు అయ్యే ఖర్చు భరించే విషయంలో తమ పరిస్థితిని నివరించవలసిందిగా మా ప్రభుత్వం నన్ను ఆదేశించింది.

"కాంగోలో సమితి సేనలకు అయ్యే ఖర్చును భరించే సమస్యను గురించి చర్చించిన ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధిసభ నాల్గవ ప్రత్యేక సమావేశం, భవిష్యత్తులో శాంతిపరిరక్షణ దళాలకు అయే ఖర్చు భరించే విషయంలో కొన్ని సూత్రాలను రూపొందిస్తూ, సమస్యతో సంబంధంవున్న దేశాల విషయంలో అవసరమైనప్పుడు ఏ సభ్యదేశంపట్లనైనా సమితి ప్రత్యేక పరిశీలన జరిపి, మినహాయింపు సౌకర్యం కలిగించవచ్చునని సూచించింది.

"భారత్‌లోనేగాక కొన్ని ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా దేశాలు సమర్పించిన పత్రం ప్రాతిపదికపైనే ఈ సూత్రం రూపొందించబడింది.

"సెప్టెంబర్ మధ్యలో లేదా ఉథాంట్ భద్రతామండలికి ప్రాసిన లేఖలో కూడా యుద్ధవిరమణరేఖ ఉల్లంఘన సంఘటనలు ప్రారంభం కావడం, తత్ఫలితంగా భారత్‌పై పాకిస్తాన్ దురాక్రమణ విస్తృతం కావడం ముప్పుగల విషయాలు పేర్కొనబడినవి. దీని వల్ల భారత్ దురాక్రమణకు లోనయిందని స్పష్టమవుతున్నది. అందువల్లనే దురాక్రమణకు లోనయిన భారతదేశం సమితి సర్వప్రతినిధిసభ నాల్గవ ప్రత్యేక సమావేశం చేసిన 1874 వ తీర్మానానికి అనుగుణంగా, భారత ఉపఖండానికి పంపే సమితి పరిశీలకుల బృందాలకు అయ్యే ఖర్చులను భారత్ భరించడానికి భారత ప్రభుత్వం విస్పష్టంగా తెలియజేస్తున్నది.

"ఈ లేఖను భద్రతామండలి, సర్వప్రతినిధిసభ సభ్యులకు జారీచేయవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను."

సమితి శాంతిసేనకు కోసం మూడు నెలలకు ఖర్చు దాదాపు 16,45,000 డాలర్లు కాగలదని సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ భద్రతామండలికి సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు.

1966 బడ్జెట్‌లో సమితి శాంతిసేనల నిర్వహణకోసం 6,05,000 డాలర్లు రేటు యుంచవలసిందిగా ఉథాంట్ కోరారు. మామూలుగా భారతదేశం ఈ బడ్జెట్‌లో 1.85 శాతం భరించవలసి వస్తుంది.

భద్రతామండలి శాశ్వత ప్రతినిధుల చర్చ

సమితిహార్యాలయం, అక్టోబరు 5: భద్రతామండలి శాశ్వత సభ్యులైన బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా, అమెరికా దేశాల ప్రతినిధులు నేటి ఉదయం ఇక్కడ ఇష్టాగోష్ఠిగా సమావేశమై సైనిక పరిశీలక బృందాల విషయమై భారత్‌కు సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు మధ్య జరుగుతున్న వాదోపవాదాలను గురించి చర్చించారు.

ఈ విషయంపై వీరు ఒకరి అభిప్రాయాలను మరొకరు తెలుసుకున్నారని, బహుశా శాశ్వతేతర సభ్యులతో కూడా సంప్రతింపులు జరగే అవకాశమని అభిజ్ఞవర్గాల వారు చెప్పారు.

సమితి శాంతి పరిరక్షణ దళాల నిర్వహణ విషయంలో భద్రతా మండలి తరుచుగా చేస్తున్న ఆరోపణలు ఉథాంట్ అతిక్రమించినట్లు రష్యా, ఫ్రాన్స్‌లు ఈ సమావేశంలో తమ అభిప్రాయం వ్యక్తపరిచినవని, గాగా బ్రిటన్, అమెరికాలు ఉథాంట్ చర్యను సమర్థించినవని తెలుస్తున్నది.

మలేసియా ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

ముఖ్యంగా పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో వ్యవహరిస్తున్న తీరునబట్టి ఇలా జరగగలదని తనకు చాల కాలం క్రితమే తెలుసు నన్నారు.

మలేసియాను ఆఫ్రోఏషియా సమాజం నుంచి దూరం చేయడానికి శ్రీ భుట్టో, ఇండోనేసియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాండ్రియోతో కలసి కుట్ర పన్నారనడానికి మలేషియాకు సాక్ష్యం కలదని ఆయన అన్నారు. అండస్‌లో జరిగిన కామన్వెల్త్ ప్రధానుల సమావేశంలో మలేషియాపై దురాక్రమణ జరిపిన ఇండోనేసియాను అభినందించడానికి శ్రీ భుట్టో వ్యతిరేకించారని శ్రీ తుంకూ అన్నారు.

మలేసియాతో దౌత్య సంబంధాలు తెగతెంపులు చేసుకోడానికి శ్రీ భుట్టో చూపిన కారణాలు పేలవంగా వున్నాయని శ్రీ తుంకు చెబుతూ పాకిస్తాన్ తాము యుద్ధం చేస్తున్న భారత్‌తో దౌత్య సంబంధాలు తెగ తెంపులు చేసుకోకుండా వుండడం తనకు ఆశ్చర్యం కలిగిస్తోందని వివరించారు.

పాకిస్తాన్, చైనా కుమ్మక్కు అయినవా అని ప్రశ్నించగా పాకిస్తాన్ ఏమి చేసినా చైనా ఆమోదంతోనే చేస్తుందని శ్రీ తుంకు సమాధానమిచ్చారు.

1962 లో భారతకు చైనాతో సీమాప్రదేశ సంఘర్షణలో భారత్‌కు మలేసియా మద్దతు నివ్వడం పాకిస్తాన్‌పట్ల అమిత్రతత్వంగా పరిగణించడం సాధ్యమేనని శ్రీ తుంకు అన్నారు

ఎటువంటి వాని, మరుగు లేకుండా తీసుకున్న ఈ తీవ్ర చర్య రాజనీతిజ్ఞత లోపాన్ని తెలియజేస్తున్నదని శ్రీ తుంకు ప్రకటించారు.

భారత్—పాకిస్తాన్ పోరాటంలో దురాక్రమణదారుని, దురాక్రమణకు గురయిన వారిని గుర్తించడంలో మలేసియా విఫలమయిందని పాకిస్తాన్ చేసిన ఆరోపణలను శ్రీ తుంకు ఖండించారు.

భారత్—పాకిస్తాన్ పోరాటంపై భద్రతా మండలి చర్చలో మలేసియా ప్రతినిధి చేసిన ప్రసంగం ఏకపక్షంగా, శత్రు వర్గానికి పూనుకుంటూ పాకిస్తాన్ పంపిన నిరసనను నిస్సంకోచంగా మలేసియా త్రోసివేయడంలో పాకిస్తాన్ దౌత్య సంబంధాలు తెగతెంపులు చేసుకొన్నది.

ఈ వివాదంలో మలేసియా తటస్థంగా వున్నదని శ్రీ తుంకు పునరుద్ఘాటిస్తూ పాక్ ఆరోపణలను ఖండించారు.

జక్యరాజ్యసమితి, అక్టోబర్ 6—భద్రతా సమితి సభ్యులు నేడు, కాశ్మీర్‌పై ఇష్టాగోష్ఠి సంప్రదింపులు జరిపారు.

కాశ్మీర్ లో ప్లెబిసైట్ జరగడం కల్ల

సమితి పరిశీలకుల వేషంలో మీర్ ఖాసిం ప్రవేశం : పాక్ ఆరోపణల ఖండన

సమితి కార్యాలయం, అక్టోబరు 6 :

కాశ్మీర్‌లో జనవాక్య సేకరణ జరగదని సమితి సర్వసభ్య సమావేశంలో భారతి ప్రతినిధి సయిద్ మీర్ ఖాసిం పునరుద్ఘాటించారు గత వారం పాకిస్తాన్ ప్రతినిధి చేసిన ప్రసంగానికి మీర్ ఖాసిం నిన్న సమాధానమిస్తూ ఈ రీతిగా చెప్పారు.

మీర్‌ఖాసిం తమ ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు. "భారత దేశంతో విలీనాన్ని కాశ్మీర్ ప్రజలు ఆమోదించారు. భారత దేశంతో తిరుగులేని విలీనాన్ని కోరే రాజకీయ పార్టీని సమర్థిస్తున్నారు. ఎన్నికలలో తమ అభిప్రాయాలను పదేపదే స్పష్టం చేస్తున్నారు. ఇంతటితో వారు వూరుకోలేదు. గత 18 సంవత్సరాలలోనూ పాకిస్తాన్‌నుంచి తెచ్చుకున్నట్లు తమ రాష్ట్రాన్ని రక్షించుకునేందుకు రక్తాన్ని ధారపోశారు".

కాశ్మీర్‌కు సంబంధించి సమితి కాశ్మీర్‌సంఘ తీర్మానంలోనిమొదటిరెండు భాగాలను పాకిస్తాన్ అమలు చేసిన తర్వాతనే భారత దేశం హామీ ప్రకటిస్తుందని స్పష్టంగా చూపేందుకు మీర్‌ఖాసిం రికార్డులనుంచి అనేక భాగాలను పేర్కొన్నారు.

కాశ్మీర్‌లో రాజ్యాంగ శాసనసభ ఏర్పాటు, భారత్‌తో విలీనాన్ని ఆ సభ ఆమోదించడం, తర్వాత జరిగిన ఎన్నికల ముప్పగు విషయములను వివరించి, మీర్‌ఖాసిం ఇలా ప్రకటించారు. "ఇందువల్ల కాశ్మీర్ ప్రజల అభిమతాన్ని ఇంకా తెలిసికోవాలనే వాదం ఎంత మాత్రం సమర్థనీయం కాదు. భారత ప్రభుత్వం తమ విధానాన్ని విస్పష్టంగా చెప్పారు. నేను దీనిని పునరుద్ఘాటిస్తున్నాను— జనవాక్య సేకరణ జరగదు."

అంతర్జాతీయ సంస్థలలో భారతదేశం తరపున పాల్గొనే ముస్లిం లలో ఒక విశిష్టమైన బలహీనత కనిపిస్తోందనీ, వారి పట్ల తాము సానుభూతి చూపుతున్నామని

(మిగతా 6 వ పేజీలో)

భారత్‌కు 3 కోట్ల మార్కుల ఋణం

బాన్, అక్టోబర్ 6 : ఫ్రాంక్‌ఫర్ట్ పట్టణ జర్మనీ పునర్నిర్మాణ వ్యవహారాల బ్యాంకుతో, బాన్‌లోని భారత రాయబార శ్రీ కె. ఎన్. బెనర్జీ 3 కోట్ల మార్కులు (సుమారు 27,000 స్టెర్లింగులు) ఋణ సహాయానికి సంబంధించిన బప్పందంపై సంతకాలు చేశారని, భారత రాయబార కార్యాలయంవారు ప్రకటించారు.

మైసూరులో విద్యుచ్ఛక్తితో పనిచేసే ఒక దుక్కి ఇనుము ఫ్యాక్టరీ నిర్మాణానికి ఈ ఋణ సహాయం వినియోగించబడుతుంది.

విజయవాడలో ముఖ్యమంత్రి కార్యక్రమం

హైదరాబాద్, అక్టోబర్ 6 : ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అక్టోబర్ 8వ తేదీన ఇక్కడనుంచి ఎక్స్‌ప్రెస్‌లో విజయవాడకు బయల్దేరి తొమ్మిదవ తేదీ ఉదయం 4.55 గంటలకు విజయవాడ చేరుకొంటారు.

అక్కడ వ్యవసాయోత్పత్తిపై జరిగే గోష్ఠిని ముఖ్యమంత్రి అధ్యక్షత వహిస్తారు. ఆ రోజు ఉదయం పారదర్శిణ తరగతులకు ప్రారంభోత్సవంచేసి, సదవతేదినాటికి సికింద్రాబాద్ తిరిగివస్తారు.

వివాహం

విజయవాడ, అక్టోబర్ 6 : విజయవాడ వాస్తవ్యులు శ్రీ విమ్మగడ్డ వెంకటకృష్ణారావుగారి (ఆంధ్రపత్రిక స్థానిక ఏజంట్) తృతీయ పుత్రుడు చి. శివరామప్రసాదుకు, తెనాలి వారు వాస్తవ్యులు శ్రీ వెంపాటి వెంకట సుబ్బారావుగారి తృతీయ పుత్రిక, శ్రీ కొమ్మాలెడ్డి సూర్యనారాయణగారి మనుమరాలుఅయిన చి.సౌ.విజయలక్ష్మికి నేటిఉదయం 8.29 గంటలకు ఏలూరులో వైభవోపేతంగా వివాహం జరిగింది. ఆంధ్ర పవిత్ర పాత్రపత్రిక సంపాదకులు శ్రీ శివలెంక రాధాకృష్ణ, శ్రీయుతులు తిమ్మారెడ్డి, అల్లూరి బాబీనీడు, మంత్రిత.వి.రాఘవులు, దుక్కిపాటి మధుసూదనరావు, పర్వతనేని చంద్రశేఖరరావు, తదితర ప్రముఖులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రభృతులు శుభాకాంక్ష సందేశాలు పంపారు.

మద్రాసు-బెంగుళూరు రవాణా కంపెనీ

విజయవాడ బ్రాంచి ఉద్యోగుల సంఘం ఎన్నికలు

విజయవాడ, అక్టోబర్ 6—మద్రాసు, బెంగుళూరు ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ, విజయవాడ బ్రాంచి ఉద్యోగుల సంఘం ఎన్నికలక్కడ బి. ఎస్. టి. యు. సి. కార్యాలయంలో జరిగింది. శ్రీయుతులు పి. రామకృష్ణారెడ్డి (అధ్యక్షులు), కె. సూర్యనారాయణ శర్మ (ఉపాధ్యక్షులు), జి. వి. పూర్ణచంద్రరావు (ప్రధాన కార్యదర్శి,) పి. సత్యనారాయణ (సహాయ కార్యదర్శి,, వి. పి. కృష్ణమాచారి)జిల్లా కార్యదర్శి(, వి. పి. కృష్ణమాచారి (కోశాధికారి)గా ఎన్నికైనారు. మరో 7 గురు సభ్యులు కార్యవర్గ పక్ష నిర్మాణానికి ఎన్నికైనారు.

గోదావరి డెల్టాలో 50 వేల ఎకరాలలో ముందు సాగుకు నీరు

ఈ నెల 15 లోగా ఏర్పాట్లు: మంత్రి ఎ.సి.వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 6 : గోదావరి పశ్చిమ డెల్టాలో 30 వేల ఎకరాలకు, తూర్పు, మధ్య డెల్టాలలో 20 వేల ఎకరాలకు ముందు నాట్లుకుగాను గోదావరి నుంచి నీరు ఇచ్చే ఏర్పాట్లు ఈ నెల 15వ తారీఖుకు తీర్మానమవుతాయని రాష్ట్ర నీటి పారుదల శాఖామంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి ఈ వేళ "ఆంధ్రపత్రిక" ప్రతినిధితో చెప్పారు.

గోదావరిలో నీరు ఉంటే జులో 50 వేల ఎకరాలకు నీరు ఇచ్చే సన్నాహాలు చేస్తారని, నీరు చాలకపోతే ఆ అదనపు భూములను నీటిసరఫరా జరగదని మంత్రి అన్నారు.

జూన్‌నెలలోపల ఎత్తిపోతల సాగు పథకాలద్వారా 86 లక్షల రూపాయల వ్యయం చేస్తారని ఆయన చెప్పారు.

అల్ప జల్లులలో పథకాలు ఎలా అమలు జరుగుతున్నాయో, ఈ నెల 13వ సూపరింటెండింగ్ ఇంజనీర్ల లోను, చీఫ్ ఇంజనీర్లలోను సమావేశాలు జరిపి, సమీక్ష చేస్తామని ఆయన అన్నారు.

షిల్లాంగ్, అక్టోబర్ 6—గత కొంతకాలంగా తూర్పు పాకిస్తాన్‌లోని అల్ప సంఖ్యాక వర్గాలకుచెందిన వేయిమంది త్రిపురక్కడ సభ వచ్చివేశారని, అధికార వర్గాల ద్వారా నేడిక్కడ తెలియవచ్చింది.

రొడీషియా సమస్యపై విల్సన్‌తో స్మిత్ చర్చలు

లండన్, అక్టోబర్ 6 : రొడీషియాను స్వాతంత్ర్యం ప్రదానం గురించి అత్యున్నత స్థాయిలో నేడిక్కడ చర్చలు జరిగాయి. బ్రిటిష్ ప్రధాని విల్సన్, రొడీషియా ప్రధాని ఇయాన్‌స్మిత్ చర్చించారు.

అంతకుపూర్వం రా పు న్నె ల్తు వ్యవహారాల మంత్రి అర్థర్ బాటమ్‌లీతో శ్రీ స్మిత్ రెండు గంటలసేపు చర్చించారు.

క్షేమకరంగా స్వాతంత్ర్యం కావాలనే శ్రీ స్మిత్ పట్టుదలతో ఉన్నందున ఈ చర్చలలో రాజీ కుదిరే సూచనలేవీ ఇంటవరకు వ్యక్తం కాలేదని, పరిశీలకులు అన్నారు.

చర్చల అనంతరం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తానిందా ఆ భావంతోనేవున్నట్లు శ్రీ స్మిత్ పేర్కొన్నారు.

పాక్ వైమానిక సేనాని పెకింగ్‌కు పయనం

కొలంబో, అక్టోబర్ 6—పాక్ వైమానిక దళం ప్రధాన సేనాని ఎయిర్ మార్షల్ అసర్ ఖాన్ చైనాలో పర్యటనకై నేడుతా కరాచీనుంచి పెకింగ్‌కు వచ్చారు.

సమితి పరిశీలకుల బృందం ఖర్చులు

తనకు నిమిత్తం లేదని ఢిల్లీ స్పష్టీకరణ

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 6 :

భారత ఉపఖండానికి కొత్తగా పరిశీలకుల బృందాన్ని పంపడంవల్ల సమితికయ్యే ఖర్చులను భరించే విషయమై భారత దేశం తన షరతులను నేడు సమితికి తెలియజేసింది

ఈ విషయమై భారత్ తన వైఖరిని సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు బహిరంగా మూడవసారి తెలియజేసింది. అయితే సమితిలోని భారత శాశ్వత ప్రతినిధి శ్రీ జి. పార్థసారథి నేడు ఒక లేఖ రూపంలో ఈ సంగతి మళ్లీ తెలియజేశారు. ఈ లేఖను భద్రతామండలి పత్రంగా ప్రచురిస్తారు.

సమితి భారత ఉప ఖండానికి కొత్తగా పంపుతున్న పరిశీలకుల బృందానికయ్యే ఖర్చులను "దురాక్రమణకు లోనైన దేశంగా" భారత్ భరించవలసిన పనిలేదని శ్రీ పార్థసారథి ఈ లేఖలోస్పష్టం చేశారు.

శ్రీ పార్థసారథి తమ లేఖలో ఇలా పేర్కొన్నారు :

"భారత—పాకిస్తాన్ సరిహద్దులలోను, జమ్మూ—కాశ్మీర్ యుద్ధవిరమణరేఖ పొడవునా, కొత్తగా పరిశీలక బృందాల ఏర్పాటుకు అయ్యే ఖర్చు భరించే విషయంలో తమ పరిస్థితిని నివరించవలసిందిగా మా ప్రభుత్వం నన్ను ఆదేశించింది.

"కాంగోలో సమితి సేనలకు అయే ఖర్చును భరించే సమస్యను గురించి చర్చించిన ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధిసభ నాల్గవ ప్రత్యేక సమావేశం, భవిష్యత్తులో శాంతిపరిరక్షణ దళాలకు అయే ఖర్చు భరించే విషయంలో కొన్ని సూత్రాలను రూపొందిస్తూ, సమస్యతో సంబంధంవున్న దేశాల విషయంలో అవసరమైనప్పుడు ఏ సభ్యదేశంపట్లనైనా సమితి ప్రత్యేక పరిశీలన జరిపి, మినహాయింపు సౌకర్యం కలిగించవచ్చునని సూచించింది.

"భారత్‌లోనేగాక కొన్ని ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా దేశాలు సమర్పించిన పత్రం ప్రాతిపదికపైనే ఈ సూత్రం రూపొందించబడింది.

"సెప్టెంబర్ మధ్యలో లేదా ఉథాంట్ భద్రతామండలికి ప్రాసిన లేఖలో కూడా యుద్ధవిరమణరేఖ ఉల్లంఘన సంఘటనలు ప్రారంభం కావడం, తత్ఫలితంగా భారత్‌పై పాకిస్తాన్ దురాక్రమణ విస్తృతం కావడం ముప్పుగల విషయాలు పేర్కొనబడినవి. దీని వల్ల భారత్ దురాక్రమణకు లోనయిందని స్పష్టమవుతున్నది. అందువల్లనే దురాక్రమణకు లోనయిన భారతదేశం సమితి సర్వప్రతినిధిసభ నాల్గవ ప్రత్యేక సమావేశం చేసిన 1874 వ తీర్మానానికి అనుగుణంగా, భారత ఉపఖండానికి పంపే సమితి పరిశీలకుల బృందాలకు అయ్యే ఖర్చులను భారత్ భరించడానికి భారత ప్రభుత్వం విస్పష్టంగా తెలియజేస్తున్నది.

"ఈ లేఖను భద్రతామండలి, సర్వప్రతినిధిసభ సభ్యులకు జారీచేయవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను."

సమితి శాంతిసేనకు కోసం మూడు నెలలకు ఖర్చు దాదాపు 16,45,000 డాలర్లు కాగలదని సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ భద్రతామండలికి సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు.

1966 బడ్జెట్‌లో సమితి శాంతిసేనల నిర్వహణకోసం 6,05,000 డాలర్లు రేటు యుంచవలసిందిగా ఉథాంట్ కోరారు. మామూలుగా భారతదేశం ఈ బడ్జెట్‌లో 1.85 శాతం భరించవలసి వస్తుంది.

భద్రతామండలి శాశ్వత ప్రతినిధుల చర్చ

సమితిహార్యాలయం, అక్టోబరు 5: భద్రతామండలి శాశ్వత సభ్యులైన బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా, అమెరికా దేశాల ప్రతినిధులు నేటి ఉదయం ఇక్కడ ఇష్టాగోష్ఠిగా సమావేశమై సైనిక పరిశీలక బృందాల విషయమై భారత్‌కు సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు మధ్య జరుగుతున్న వాదోపవాదాలను గురించి చర్చించారు.

ఈ విషయంపై వీరు ఒకరి అభిప్రాయాలను మరొకరు తెలుసుకున్నారని, బహుశా శాశ్వతేతర సభ్యులతో కూడా సంప్రతింపులు జరగే అవకాశమని అభిజ్ఞవర్గాల వారు చెప్పారు.

సమితి శాంతి పరిరక్షణ దళాల నిర్వహణ విషయంలో భద్రతా మండలి తరుచుగా చేస్తున్న ఆరోపణలు ఉథాంట్ అతిక్రమించినట్లు రష్యా, ఫ్రాన్స్‌లు ఈ సమావేశంలో తమ అభిప్రాయం వ్యక్త పరిచినవని, గాగా బ్రిటన్, అమెరికాలు ఉథాంట్ చర్యను సమర్థించినవని తెలుస్తున్నది.

మలేసియా ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

ముఖ్యంగా పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో వ్యవహరిస్తున్న తీరునబట్టి ఇలా జరగగలదని తనకు చాల కాలం క్రితమే తెలుసు నన్నారు.

మలేసియాను ఆఫ్రోఏషియా సమాజం నుంచి దూరం చేయడానికి శ్రీ భుట్టో, ఇండోనేసియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాండ్రియోతో కలసి కుట్ర పన్నారనడానికి మలేషియాకు సాక్ష్యం కలదని ఆయన అన్నారు. అండస్‌లో జరిగిన కామన్వెల్త్ ప్రధానుల సమావేశంలో మలేషియాపై దురాక్రమణ జరిపిన ఇండోనేసియాను అభినందించడానికి శ్రీ భుట్టో వ్యతిరేకించారని శ్రీ తుంకూ అన్నారు.

మలేసియాతో దౌత్య సంబంధాలు తెగతెంపులు చేసుకోడానికి శ్రీ భుట్టో చూపిన కారణాలు పేలవంగా వున్నాయని శ్రీ తుంకు చెబుతూ పాకిస్తాన్ తాము యుద్ధం చేస్తున్న భారత్‌తో దౌత్య సంబంధాలు తెగతెంపులు చేసుకోకుండా వుండడం తనకు ఆశ్చర్యం కలిగిస్తోందని వివరించారు.

పాకిస్తాన్, చైనా కుమ్మక్కు అయినవా అని ప్రశ్నించగా పాకిస్తాన్ ఏమి చేసినా చైనా ఆమోదంతోనే చేస్తుందని శ్రీ తుంకు సమాధానమిచ్చారు.

1962 లో భారతకు చైనాతో సీమాప్రదేశ సంఘర్షణలో భారత్‌కు మలేసియా మద్దతు నివ్వడం పాకిస్తాన్‌పట్ల అమిత్రతత్వంగా పరిగణించడం సాధ్యమేనని శ్రీ తుంకు అన్నారు

ఎటువంటి వాని, మరుగు లేకుండా తీసుకున్న ఈ తీవ్ర చర్య రాజనీతిజ్ఞత లోపాన్ని తెలియజేస్తున్నదని శ్రీ తుంకు ప్రకటించారు.

భారత్—పాకిస్తాన్ పోరాటంలో దురాక్రమణదారుని, దురాక్రమణకు గురయిన వారిని గుర్తించడంలో మలేసియా విఫలమయిందని పాకిస్తాన్ చేసిన ఆరోపణలను శ్రీ తుంకు ఖండించారు.

భారత్—పాకిస్తాన్ పోరాటంపై భద్రతా మండలి చర్చలో మలేసియా ప్రతినిధి చేసిన ప్రసంగం ఏకపక్షంగా, శత్రు వర్గానికి పూనుకుంటూ పాకిస్తాన్ పంపిన నిరసనను నిస్సంకోచంగా మలేసియా త్రోసివేయడంలో పాకిస్తాన్ దౌత్య సంబంధాలు తెగతెంపులు చేసుకొన్నది.

ఈ వివాదంలో మలేసియా తటస్థంగా వున్నదని శ్రీ తుంకు పునరుద్ఘాటిస్తూ పాక్ ఆరోపణలను ఖండించారు.

జక్యరాజ్యసమితి, అక్టోబర్ 6—భద్రతా సమితి సభ్యులు నేడు, కాశ్మీర్‌పై ఇష్టాగోష్ఠి సంప్రదింపులు జరిపారు.

స్వామి మాధవానంద్ జీ అస్తమయం

రామకృష్ణమఠం అధ్యక్షుడు

కలకత్తా, అక్టోబర్ 6 : రామకృష్ణ మఠం, రామకృష్

అక్టోబరు 2 న గాంధిజయంతి ఉత్సవ సందర్భంగా మృతవీరుల సంస్మరిస్తూ రాష్ట్ర రాజధానిలో జరిగిన బ్రహ్మాండమైన పూలేగింపు. తరువాత వార్‌మినార్‌వద్ద జరిగిన గాంధిజయంతిసభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆ సభలో ఉపన్యసిస్తున్న దృశ్యం.

సహకార రైస్ మిల్లులు పెట్టి ఆహారరంగాన్ని అస్తవ్యస్తం చేయవద్దు : ప్రభుత్వానికి రైస్ మిల్లర్ల హెచ్చరిక

విజయవాడ, అక్టోబరు 6 : "ప్రస్తుత అత్యయిక పరిస్థితులలో సైనిక రంగంతో పాటు సమాన ప్రాముఖ్యం వహించే ఆహార రంగాన్ని తారుమారు చేయవద్దు"అని యీ ఉదయం యిక్కడ రైసుమిల్లర్సు హాలులో జరిగిన ఆంధ్రప్రదేశ్ రైసుమిల్సు వోనర్సు సమావేశంలో ఏలూరు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నాగార్జునసాగర్, శ్రీశైలంప్రాజెక్టు మొదలగు పెద్దప్రాజెక్టులు ఫలితంవల్ల ముందరకాలిగా నడుస్తున్న పరిస్థితులలో సహకార రైసుమిల్లుల స్థాపనకు ప్రభుత్వం సుమారు 250 కోట్ల రూపాయలు వెచ్చించ ప్రయత్నించటం సమంజసం కాదని కూడ వారు తమ ఆందోళనను వ్యక్తం చేశారు.

దేశాన్నేమాన్ని కాక రాబోవు ఎన్నికలదృష్ట్యా రాజకీయ ప్రయోజనాలను సాధించటం కోసం ప్రభుత్వం యీ ప్రయత్నాన్ని సంకల్పించింది అని తమ అనుమానాన్ని కూడా ప్రకటించారు. 9 వ తారీఖున యిక్కడికి కేంద్ర ఆహారమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి వచ్చినపుడు వారిని కలుసుకొని యీ విషయాలు చర్చించటానికి అవసరమైతే ఢిల్లీకి వెళ్లి, భారత ప్రధానిని, రాష్ట్రపతిని సందర్శించి రాష్ట్రంలో సుమారు 6000 రైసుమిల్లులు గంపాలయ్యే పరిస్థితిని కనీసం యీ అత్యయిక పరిస్థితులు గడిచేవరకైనా తొలగించమని విన్నవించాలని నిశ్చయించారు.

ఉదయం సమావేశానికి రాష్ట్రం అన్ని ప్రాంతాలనుండి 150 మందికిపైగా ప్రతినిధులు హాజరైనారు. సమావేశకర్త శ్రీ అట్లూరి వెంకట్రామయ్య స్వాగతం పలికారు.

శ్రీ కోవెలమూడి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. రైస్‌మిల్లర్సు అసోసియేషన్ కార్యదర్శి శ్రీ కె. రోశయ్య మహాసభను ప్రారంభించారు.

శ్రీయుతులు గురుమూర్తి, పొట్లూరి గోపాలకృష్ణయ్య, సూర్యనారాయణ,మేమూరి వెంకటుత్పన్నం, గద్దె వెంకటకృష్ణయ్య, కె. వీరయ్య, కొల్లి వెంకటేశ్వరరావు, అరుసేటి రామయ్య, దోరి సుబ్రహ్మణ్యం ప్రభృతులు రైసుమిల్సు వోనర్సు జీవనోపాధికి ఏదో ఒకటి చేసుకోగలరని, కాని ప్రభుత్వం సహకార మిల్లుల స్థాపనద్వారా ప్రజాద్రవ్యాన్ని దుర్వినియోగం చేయబోతున్నదని, యీనాడు సహకార సంస్థవంటి పెద్ద బ్లాకు మార్కెటుదారు మరొకరు లేరని, స్పష్టం చేశారు. బంగారు కంట్రోలు, బస్సులు జాతీయంచేయటంవల్ల ప్రజలకు ఏవిధంగా ఏమాత్రం సౌకర్యం కలగటంలేదో, అదే విధంగా రైసుమిల్లు పరిశ్రమ జాతీయం చేయటంవల్ల ఏమాత్రం ప్రయోజనం ఉండదు అని స్పష్టం చేశారు.

అధ్యక్షులు తమ ప్రసంగంలో, లుప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోవున్న రైసుమిల్లులకు తగినంత పనిలేదని, సంవత్సరంలో 200 రోజులు పగలు మాత్రమే చేసేందుకు పని వుందని, యిటువంటి పరిస్థితులలో వీటిస్థానే సహకార మిల్లుల స్థాపన ఆలోచన ఎందుకు వచ్చింది? అని ప్రశ్నించారు. కృష్ణాజిల్లాలో 140 మిల్లులు, గుంటూరు జిల్లాలో 121 మిల్లులు సహకారరంగంలో స్థాపించాలని ప్రభుత్వం సంకల్పించినట్లు తెలుస్తున్నదని, సహకార సంస్థలలో ఒక బస్తా వరుగునాని, మేలురకపు విత్తనాలుకాని దొరకటం ఎంత దుర్లభమో అందరికీ తెలిసిన విషయమేనని, అందువల్ల సహకార రైసుమిల్లుల స్థాపనవల్ల ప్రభుత్వానికి, ప్రజలకు ఎన్నో యిబ్బందులు సంభవించవున్నవని హెచ్చరించారు.

సభాప్రారంభకులు శ్రీ కె. రోశయ్య తమ ప్రసంగంలో రాష్ట్రంలో రైసుమిల్లులు సమర్థవంతంగా నిర్వహించబడటం లేదని, యిపుడు సహకార మిల్లులు స్థాపిస్తున్నారా? అటువంటిది ఏమీలేదు అన్నారు. బియ్యం తక్కువ దిగుబడి అవుతున్నది, అందువల్ల కొత్తమిల్లులు పెడుతున్నారా? అంటే, యిప్పుడు మిల్లులు సూటికి 70 శాతం యింకా కొంచెం ఎక్కువకూడ దిగుబడి చేస్తున్నవని, ప్రభుత్వంవారు స్థాపించే మిల్లుల్ల అంతకన్న ఎక్కువ దిగుబడి చేయగలవా అని సవాలు చేశారు. మట్టి, నూకలు కలుస్తున్నాయనే కారణంగా కొత్త ప్రయత్నం తలపెట్టితే, ఏ దేశంలోన్నైనా మట్టిని నూకలను, బియ్యాన్ని వేరుచేసే యంత్రాంగం ఉంటే దాన్ని పట్టుచేస్తే వాటి సహాయంతో మట్టి, నూకలు లేకుండా చేస్తాంకదా! అన్నారు. శవిధంగా అధునీకరణకు, యంత్రీకరణకు సిద్ధంగావున్న రైసుమిల్లు వోనర్సును తొలగించి, వారి పెట్టుబడి సుమారు 300 కోట్ల రూపాయలను గంగపాలుచేసి, ఆ పెట్టుబడిస్థానే సహకార రైసుమిల్లుల రూపంలో ప్రజాద్రవ్యాన్ని మరో 250 కోట్లకుపైగా వెచ్చించటం దుర్వినియోగం కాదా అని ప్రశ్నించారు.

శ్రీ పొట్లూరి గోపాలకృష్ణయ్య తమ ప్రసంగంలో రాష్ట్రంలో చిన్నవి, పెద్దవి అన్నీ కలసి సుమారు 6000 రైసుమిల్లులు ఉన్నాయని అంచనా అని, ఒక్కొక్కమిల్లుకు సగటున 10 మంది భాగస్తుల చొప్పున సుమారు 60000 యజమానులు యీ రైసుమిల్లు పరిశ్రమను నిర్వహిస్తున్నారని, దాదాపు 6 లక్షల పనివారు యీ పరిశ్రమ మూలంగా జీవిస్తున్నారని, కోట్లకొలది జనాభాకు బియ్యం అందించి, సేవచేస్తున్నారని, వీరినందరిని తొలగించి ప్రభుత్వం ఏమి సాధించదలచినట్లు అని ప్రశ్నించారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన బండ్లు ఉన్నవి వున్నట్లుగా (As is where is) అమ్మకమునకు అర్హించగలవు. నిర్ణీతమైన ప్రదేశములో సదరు బండ్లను పరిశీలించ కొనవచ్చును.

మేక్	బండ్ల సంఖ్య	నిలిపియుంచబడినస్థలము
1. డాడ్జి	17	విజయవాడ
2. టి. ఎం. బి.	16	విజయవాడ
3. డాడ్జి	12	బర్నాలు డిపో
4. కామెట్	1	హైదరాబాద్

పూర్తిచేయబడని టెండరు షెడ్యూల్సు అసిస్టెంట్ స్టాక్స్ ఆఫీసర్ (డిస్పోజల్స్) ఎ. పి. ఎస్. ఆర్. టి. సి., ముషీరాబాద్, హైదరాబాద్—20 వారికి రు. 5/— చెల్లించి పొందవచ్చును. టెండరు ఫారములు 11—10—65 నుండి 2—11—65 వరకు జారీచేయబడును. సక్రమముగా పూర్తిచేయబడిన సీలుచేసిన టెండర్లు 2—11—65 తేది మధ్యాహ్నం 2—30 గంటలవరకు అందుకొనబడి అదేరోజు మధ్యాహ్నం 3—00 గంటలకు తెరువబడును. టెండర్లు తెరువబడునపుడు టెండరర్లుగాని లేక వారి ప్రతినిధులుగాని హాజరుకావచ్చును.

ముషీరాబాద్, హైదరాబాద్ (ఎ. పి.) } (సం) కె రామచంద్రారెడ్డి బి. ఎ. ఎస్. అడిషనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

ఉదయము మరియు సాయంకాలము

స్వయం పోషకతం సాయుధుల ఉద్బోధ

(1 వ పేజీ తరువాయి)

కొత్త పరిశ్రమలు ప్రారంభించాలని అడిగిస్తున్నామన్నారు. సుమారు మిగులు రాష్ట్రమైనా దేశమంతటతో పాటు మనం కూడా కష్ట సుఖాలలో పాలు పంచుకోవలసిన్నామని ముఖ్య మంత్రి చేసినటువంటి ఉదాత్త భావాలను శ్లాఘిస్తూ అట్టి భావమే ఇప్పుడు దేశాన్ని ఉద్ధరించేది అని అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి ఇల్లా అన్నారు: "నూలు మిల్లుల స్థాపనలో నోక్కడ లేనప్పుడు రాజకీయ అవసరాలదృష్ట్యా సైకిలు మరమ్మతు దుకాణమైనా పెట్టుకోలేని వలుగురికి ఇజరులతోపాటు లైసెన్సులు యిచ్చారు. నేను మళ్లీ ఇక్కడకు అధికారంలోకి వచ్చినప్పుడు మీరు ఇందులో ఏమైనా సవరణలు చేస్తారా అని కేంద్ర ప్రభుత్వం అడిగినప్పుడు, ఈ వలుగురు ఎన్నటికీ పరిశ్రమలు పెట్టలేరని నాకు తెలిసినా, వర్గ పక్షపాతాన్ని ఆరోపిస్తారనే భావంతో నేను ఈ వలుగురికీ అవుచేయమని చెప్పలేదు.

"ప్రభుత్వ రంగంలో ఎన్ని వందలు, వేలు కోట్లు పెట్టుబడి పెట్టినా లాభం లేదు. ప్రభుత్వరంగం యొక్క పరిమితి నాకు తెలుసు. మధ్యరకమైనటువంటి పరిశ్రమలు ప్రైవేట్ రంగంలోనే రావాలి. ఇక్కడ ఎంత నేను హైదరాబాద్ ,విశాఖపట్నంలో తప్ప మిగతా చోట్ల కొత్తవి పంపకం కావటంలేదు. ఈతేం ధీరకణకాదు.మనమెంత సేవుపంచదార, సిమెంట్‌నూలు మిల్లులుతప్పవాటికి మించిమన దృష్టిని పోవడం లేదు. విశాఖలో మనకు ఉక్కు కర్మాగారం రావచ్చు. కేంద్రం ఇంకా నిర్ణయం చేయలేదు. తుత్తునాగలు, రాగికి సంబంధించిన పరిశ్రమలు కూడా రావచ్చు. రాష్ట్రానికే కాక, దేశానికి రాజకీయ స్థిరత్వం అవసరం. రాష్ట్రంలోను, దేశంలోను కూడా ప్రజల సహకారం సాధ్యపడింది.

"4 అడుగుల 7 అంగుళాలు ఉన్నా శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి వారి ధీరత్వం ప్రదర్శనవల్ల 7 అడుగుల మనిషి అయ్యారు. పాకిస్తాన్ చేసినటువంటి కుటిలనీతి ప్రదర్శనలో భారత దేశం అంతా కూడా ఒక్కదానివలె నిలబడి వారికి గుణపాఠం చెప్పడం ప్రశంసనీయము.

"మనకెన్ని ఉక్కు కర్మాగారాలు ఉన్నా, మన గౌరవానికి భంగం కలిగినప్పుడు ప్రయోజనం లేదు. మన గౌరవం పోయినప్పుడు వెయ్యి ఉక్కు కర్మాగారాలు పెట్టుకున్నా లాభం లేదు. యుద్ధం జరిగితే మనకే పాకిస్తాన్ కంటే హెచ్చు నష్టం అని మనకు తెలుసు. అందువల్ల మనకు గత్యంతరం లేనప్పుడు, కాశ్మీర్‌లో ఒక భాగం మన దేశం నుంచి విడిపోయే ప్రమాదం ఏర్పడ్డప్పుడు లాహోర్ వైపుకు మన సైన్యాలు నడిపించాము.

"కరియప్ప వంటి పూర్వ సేనాని కుమారుని మొదలు కొని, హనుమాలు సైనికుని వరకు దేశ స్వాతంత్ర్యం కోసం అగ్రశ్రేణిలో నిలబడి పోరాడి విజయం సాధించారు. వెనుక చైనా దండయాత్ర చేసినప్పుడు భారతీయులు మా మిత్రులు చైనా వారు మా సోదరులు అని చెప్పినటు వంటి రష్యా దేశం. ఈ సారి చైనాను మళ్లీ మనలను బెదిరించేటప్పటికి పాకిస్తాన్ దండయాత్ర చేసిన సందర్భంలోనే మనకు చెప్పున్న సహాయాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తామని హామీ యిచ్చింది. ఇప్పుడుచైనా సోదరులు రష్యాకు సమితి తల్లి బిడ్డలని రష్యా గుర్తించిందనుకుంటాను. పాకిస్తాన్‌లో ప్రజల ఆదాయం తాత్కాలికంగా మన దేశంలో తలసరి ఆదాయం కంటే హెచ్చుగాఉన్నా, ఆ దేశంలో సహజంగా ఎట్టి పరిశ్రమలు తల ఎత్తలేవు. మనమంతా కూడా మన వ్యవసాయక, పారిశ్రామిక సంపదలను పెంపొందించుకోని శత్రు దాడిని తట్టుకోవడానికి నిరంతరం జాగరూకులమై ఉండాలి"

కర్మాగారంలో ఉత్పత్తి అయిన మొదటి నూలు బేళ్లను పేరుణ నిధికి సమర్పించారు. శ్రీ పెద్దిరాజు వెంకట్రావు అభివందనాలతో సభ ముగిసింది.

—:o:—

అజ్ఞాతవీరుని సమాధిపై రాష్ట్రపతి పుష్పాంజలి

ప్రాగ్, అక్టోబర్ 6 : భారత రాష్ట్రపతి మొన్న యిక్కడి విటోటోవ్ కొండపై దగల చెకోస్లొవేకియా అజ్ఞాతవీరుని సమాధిపై పుష్పాంజలి ఘటించారు.

ఆయనకు యిక్కడ చెకోస్లొవేకియా రక్షణమంత్రి శ్రీ బొహుస్లావ్ లొకుస్కీ మున్నగు ఉన్నతాధికారులు స్వాగతం యిచ్చారు. సమాధిపై పుష్పగుచ్ఛం వేసి వీరు ఉభయ దేశాల మైత్రిని గురించి జరిగింది.

మొయి నుద్దౌలా క్రికెట్

హైదరాబాద్ చే 5 వికెట్లకు 305 పరుగులు

—అబిద్ అలీ సెంచరీ

హైదరాబాద్, అక్టోబర్ 5 : మొయి నుద్దౌలా క్రికెట్ టోర్నమెంట్‌లో వజీర్ సుల్తాన్ కోర్టుకు — హైదరాబాద్‌జట్టుకు మధ్య జరుగుతున్న పోటీలో నేడు హైదరాబాద్‌జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్ల నష్టానికి 305 పరుగులు చేసింది. అబిద్‌అలీ 147 పరుగులు చేశాడు. వెంకటేశ్ 44 పరుగులు చేశాడు. అబిద్ అలీ 198 నిముషాలలో సెంచరీ చేశాడు.మొత్తం 279 నిముషాలలో 147 పరుగులు సాధించాడు. జయసింహ, హాబీద్ అహ్మద్‌లు చెరొక 16 పరుగులుచేసి అవుటయ్యారు.

స్కోరు వివరాలు :

హైదరాబాద్ మొదటి ఇన్నింగ్స్ : వెంకటేశ్ 44, అబిద్‌అలీ 147, అబ్బాస్ అలీ బేగ్ 47, జయసింహ 16, హాబీద్ అహ్మద్ 16, మహేంద్రకుమార్ 13 (బాటింగ్), వహీద్‌యార్‌ఖాన్ (బాటింగ్) 8, అదనపు పరుగులు 4, మొత్తం 5 వికెట్ల నష్టానికి 305 పరుగులు.

వికెట్ల పతనం : 1—109, 2—234, 3—262, 4—272, 5—292.

బవులింగ్ వివరాలు : కైలాష్‌గట్టాని 26—7—58—2, గోవిందరాజ 14—4—43—1, వెంకటరాఘవన్ 39—6—95—1, ఏకనాథ సోల్కర్ 29—9—70—1, సత్యేందర్‌సింగ్ 4—1—25—0.

డ్యూరండ్ ఫుట్‌బాల్

న్యూఢిల్లీ, అక్టోబర్ 5 : డ్యూరండ్ ఫుట్‌బాల్ పోటీలు లోగడ ప్రకటించినట్టు డిసెంబర్ 2 వ తేదీనుంచే ప్రారంభమవుతాయని నేడు అధికారపూర్వకంగా ప్రకటించబడింది.

అక్టోబర్ 25 తో ఎంట్రీల స్వీకారం ముగుస్తుంది.

విజయవాడలో చదరంగం పోటీలు

విజికె మూర్తికి ప్రథమ బహుమతి

విజయవాడ, అక్టోబరు 5 : అక్టోబరు ఒకటి నుండి స్థానిక సౌత్ ఇండియన్ అసోసియేషన్ నిర్వహించిన చదరంగం పోటీలు నిన్నటితో సమాప్తమైనవి. నేటి సాయంత్రం విజేతలకు బహుమతి ప్రదానం జరిగింది.

బహుమతి ప్రదానానికి జరిగిన సభకు శ్రీ రాజారావు అధ్యక్షత వహించారు. అఖిల భారత స్థాయిలో బెజవాడలో చదరంగం పోటీలు జరుపగలమని శ్రీ రాజారావు తమ ప్రసంగంలో ప్రకటించారు. యువకులు విరివిగా యీ ఆటను ఆడుతూ ఉన్నందుకైన ఆటగాళ్ళు తయారు కావాలని ఆయన అన్నారు. ప్రముఖ ఆటగాడు శ్రీ రెంటాల సుబ్రహ్మణ్యం చదరంగం ఆట ప్రాశస్త్యాన్ని తమ ప్రసంగంలో అభివర్ణించారు.

శ్రీ వి. జి. కె. మూర్తికి ప్రథమ బహుమతి, శ్రీ డి. ఎల్. నారాయణకు ద్వితీయ బహుమతి, శ్రీ రెంటాల సుబ్రహ్మణ్యానికి తృతీయ బహుమతి, శ్రీ సీతారామయ్యకు చతుర్థ బహుమతి లభించాయి.

అభివృద్ధి కృషికి ప్రైవేటు పెట్టుబడి

తూర్పుఆసియా సభలో భూతలింగం వివరణ

న్యూయార్క్, అక్టోబరు 4 : దేశాభివృద్ధి కృషిలో ప్రైవేటు పెట్టుబడులను భారత సంతోషంగా స్వీకరిస్తుందని, అలా పెట్టుబడులు లభించేందుకు అనువైన వాతావరణం ఏర్పాటు చేయాలని నిరంతరం ప్రయత్నిస్తోందని, భారత ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ భూతలింగం తూర్పు ఆసియా సమావేశంలో చెప్పారు.

జనాభా పెరుగుదల, కలిమిలేముల తారతమ్యం, భాషావైవిధ్యం, దారిద్ర్యం, అజ్ఞానం ఇటువంటి తీవ్రఇబ్బందులను ఎన్నో ఎదుర్కోవలసివస్తున్నా, ప్రజాస్వామ్యంలో, వ్యక్తిస్వేచ్ఛ, చట్టబద్ధమైన పరిపాలన నిలువుకుంటూ ఆర్థికాభివృద్ధిని సాధించడానికి భారత్ ప్రయత్నిస్తుందని, ప్రజలు 14 ఏళ్లలో జాతీయాదాయం 68 శాతానికి పైగా పెరిగిందని ఆయన వివరించారు. అధునాతన పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థకు పునాదులైన పునాదులు నిర్మితమవుతున్నవని, పారిశ్రామిక ఉత్పత్తి రెట్టింపు అయిందని, వ్యవసాయోత్పత్తి కూడా పెరుగుతోందని అన్నారు. మొదటి రెండు పంచవర్ష ప్రణాళికలలోనూ మొత్తం పెట్టుబడిలో అయిదింట నాలుగువంతులు దేశీయమైన పెట్టుబడుల ద్వారా సమకూర్చుకోబడిందని, 66 మార్చితో ఆఖరయ్యే మూడవ పంచవర్ష ప్రణాళికలో కూడా ఇదే దామాషాలో ఉంటుందని అన్నారు.

పాక్ తో సంఘర్షణ : భారత్ కు జెక్ మద్దతు

కాశ్మీర్ సమస్యపై తమ వైఖరిలో మార్పులేదని రాష్ట్రపతికి నోవోట్నీ హామీ

ప్రాగ్, అక్టోబరు 6 : కాశ్మీర్ సమస్యపట్ల తమ దేశ విధానంలో మార్పు లేదనీ, భారత దేశానికి తమ దేశం మద్దతు యిదివరకటి మాదిరిగానే ఉంటుందనీ రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు జెకోస్లొవేకియా అధ్యక్షుడు అంటోని నోవోట్నీ చెప్పినట్లు తెలుస్తోంది.

ఈ ఉభయులూ నిన్న రెండు గంటల పాటు సంప్రదింపులు జరిపారు. ఈ సంప్రదింపులు శ్రీ రాధాకృష్ణన్ వసతిలో జరిగాయి. రాష్ట్రపతితోపాటు ఈ చర్చలో కేంద్రమంత్రి శ్రీ ఎ. ఎం. భామస్ ప్రాగ్‌లోని భారతదేశ రాయబారి శ్రీ ఎం. పి. మధుర్, రాష్ట్రపతి కార్యదర్శి శ్రీ వై. డి. గుండేవియా పాల్గొన్నారు. జెకోస్లొవేకియా తాత్కాలిక విదేశాంగమంత్రి డాక్టర్ స్మైగర్ భారత దేశంలోని జెక్ రాయబారి డాక్టర్ ఇవాన్‌రోహాల్ ఇక్కడ అధ్యక్షుడు నోవోట్నీకి సలహాదారులుగా ఉన్నారు.

భారత— పాకిస్తాన్ ల మధ్య సంఘర్షణకు త్రోవ తీసిన సంఘటనలను జెకోస్లొవేకియా అధ్యక్షునికి రాష్ట్రపతి వివరంగా తెలియజేశారు.

శ్రీ నోవోట్నీ భారత దేశ విధానానికి హర్షం తెలుపుతూ భారత్‌కు తమ మద్దతు యథాతథంగానే ఉండగలదని శ్రీ రాధాకృష్ణన్‌కు హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. కాశ్మీర్ సమస్యపట్ల తమ వైఖరిలో మార్పు ఏమీలేదని తమ వైఖరిని భద్రతా మండలిలోను, సమితి సర్వసభ్య సమావేశంలోను యిదివరలో పదే పదే స్పష్టం చేశామనీ కూడా శ్రీ నోవోట్నీ తెలిపారు.

శాంతి, నిరాయుధీకరణ మున్నగు ఇతర అంతర్జాతీయ సమస్యలతోపాటు వియత్నాం, జర్మనీ సమస్యలను గురించికూడ యీ ఉభయులూ చర్చించారు.

ప్రపంచంలో ఉద్రిక్త పరిస్థితిని తగ్గించడానికి, శాంతి పరిస్థితులను కలుగజేయడానికి భారత దేశం గతంలోను ఇప్పుడు వహించిన పాత్రను జెక్ అధ్యక్షుడు నేర్కొన్నారు. జెక్ విదేశవాణిజ్య శాఖలోచ్చిత్తి శాఖలమంత్రి శ్రీ ఎఫ్. హామజూతో, శ్రీ ఎ. ఎం. భామస్, శ్రీ మధుర్ నిన్న చర్చలు జరిపారు. ఉభయ దేశాలమధ్య మరింత సన్నిహిత సంబంధాలను ఏర్పాటు చేసికొనడాన్ని గురించి యీ చర్చలు జరిగాయి.

రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు జెక్ అధ్యక్షుడు శ్రీనోవోట్నీ నిన్న రాత్రి విందు చేశారు. ఈ విందుకు వేయి మందికి పైగా అతిథులు వచ్చారు.

ఇక్కడి భారత రాయబారి నివాసగృహంలో జరిగిన భారతీయ విద్యార్థుల సమావేశంలో శ్రీ రాధాకృష్ణన్ నిన్న సాయంకాలం మాట్లాడారు. భారత రాయబారి శ్రీ మధుర్ రాష్ట్రపతికి ఆయన బృందానికి నిన్న మధ్యాహ్నం విందు చేశారు.

సముద్ర జలశుద్ధి : అంతర్జాతీయ సదస్సు

వాషింగ్టన్, అక్టోబర్ 5 : సముద్రాల నుంచి మంచినీరును తయారు చేసే ఉద్యమంలో అమెరికా అన్ని దేశాలతోను సహకరించాలని అధ్యక్షుడు శ్రీ జాన్‌సన్ నేడు విజ్ఞప్తి చేశారు.

"అయితే సముద్రజల శుద్ధికి అయ్యే ఖర్చు బాగా తగ్గాలి" అని ఆయన అన్నారు.

వాషింగ్టన్‌లో జరిగిన అంతర్జాతీయ సముద్రజల శుద్ధి సదస్సుకు సందేశమిస్తూ శ్రీ జాన్సన్ యీ "మంచినీటి తయారు పథకానికి సంబంధించి, 5 సం.లో 200 మిలియన్ డాలర్ల పరిశోధక కార్యక్రమాన్ని అమెరికా ప్రారంభించినట్లు పేర్కొన్నారు.

"దాదాంలాగే విజ్ఞానం కూడా అందరికీ చెందినది. అమెరికా యితర దేశాలతో సహకరిస్తుంది" అని ఆయన అన్నారు. 'అందుచేత మనం నిరీక్షించరేము. ప్రయత్నం సాగవర్తించే."

అమెరికా శాస్త్రజ్ఞులు చాలా చవుకగా సముద్ర జలాల నుంచి, లవణాలను వడపోసి, మంచినీరును వడపోసే కృత్రిమమయిన "వడపోత" ప్రక్రియను రూపొందించే ఉత్సాహంలో ఉన్నారు.

ఈ కృత్రిమ మయిన పద్ధతి పారలాంటి జల్లెడ ద్వారా సముద్రజలం నుంచి 99 శాతం లవణాలను వేరుచేయ వచ్చునని, శాస్త్రకారుడు డా. అతుల్ మెర్టెన్ అన్నారు.

నాలుగురోజులపాటు జరిగే ఈ సదస్సులో 1500 మంది శాస్త్రకారులు 65 దేశాలకు చెందినవారు పాల్గొంటున్నారు.

కాశ్మీర్ లో ప్లెబిసైట్ కల్ల

(1 వ పేజీ తరువాయి)

పాకిస్తాన్ ప్రతినిధి వ్యంగ్యంగా చేసిన వ్యాఖ్యానాన్ని ప్రస్తావించి పాకిస్తాన్ నాయకులు నిరాశానిస్పృహలతో యిలాంటి వ్యాఖ్యానాలు చేస్తున్నారనీ, వాటికి జవాబు చెప్పవలసిన అవసరం లేదనీఅన్నారు.

ఆయన ఇంకా యిలా అన్నారు. "ప్రపంచంలో ముస్లిం జనాభా ఎక్కువగా గల దేశాలలో భారత దేశం మూడవది. ఇందుకు భారతీయులు గర్విస్తున్నారు. భారతదేశంలోని ముస్లింలు పరిపూర్ణ పౌరులుగా రాజ్యాంగం ప్రకారం హక్కులను, సౌకర్యాలను అనుభవిస్తూ ఉండడమే కాకుండా, సాంప్రదాయాలు, చరిత్ర, స్వాతంత్ర్య పోరాటాలలో సమాన భాగస్వామ్యం ఉన్నందుకు భారత దేశంలోని ముస్లింలు గర్విస్తున్నారు.

"మా దేశం పై పాకిస్తాన్ జరిపిన దురాక్రమణను ఎదుర్కొనడంలో హిందువులు, క్రైస్తవులు ముస్లిం వారితో భారత దేశంలోని ముస్లింలు ఏకమయ్యారు. పాకిస్తాన్‌తో జరిగిన సాయుధ సంఘర్షణలో కాశ్మీర్ ముస్లింలు రణరంగంలో మొదట నిలబడి పోరాడారు. యుద్ధరంగంలో అసమాన ధైర్య సాహసాలను చూపినందుకేచ్చే ఉత్తమ బిరుదు ఒక ముస్లింకు హవల్దార్ అబ్దుల్ హమీద్‌కు లభించింది. ఆయన మూడు పాకిస్తాన్ టాంకులను ధ్వంసం చేశాడు. ఆయనకిండిలా ఉపయోగపడే వ్యక్తా? బహుశా పాకిస్తాన్ తన వీరులను ఆ విధంగా చిత్రిస్తుందేమో కాని మేము వారిని గౌరవిస్తాం. సత్కరిస్తాం.

మహారాజు కోరిక మైన కాక ప్రజలకు పూర్తి ప్రాతినిధ్యం వహించే జాతీయ మహాసభ అభ్యర్థనమైతే మాత్రమే కాశ్మీర్ విలీనాన్ని భారత దేశం ఆమోదించిందని చూపేందుకు రాష్ట్ర రాజ్యాంగ సభలోను, భద్రతా మండలిలోను షేకీ అబ్దుల్లా చేసిన ప్రకటనలోని కొన్ని భాగాలను మీర్‌ఖాసిం ఉల్లేఖించారు.

1947 లో కాశ్మీర్ భారత దేశం అంతర్భాగం కానందున అప్పుడు భారత దేశం పై పాకిస్తాన్ దురాక్రమణ చేయడం అనేది లేదనే వాదంలో దురాక్రమణను కప్పి పుచ్చుకొనడానికి పాకిస్తాన్ ప్రతినిధి చేసిన ప్రయత్నాన్ని మీర్‌ఖాసిం ప్రస్తావించి "అసలు విషయం దురాక్రమణ. అప్పుడు కాశ్మీర్ భారతదేశంలో భాగం కాదన్న వాదంతో యీ ఆలోచన మంచి లప్పించుకొనే వీలు లేదు అన్నారు."

చైనా జోక్యం మంగోలియా నిరసన

(1 వ పేజీ తరువాయి)

(భారత—పాకిస్తాన్) వివాదం శాంతియుతంగా పరిష్కారం కావాలనే తమ దేశం అభిలషిస్తోందన్నారు.

వివిధ సంఘర్షణలలో సమితి ఇరుక్కుని పోతున్నట్లు కనిపిస్తోందనీ, మొదట్లో పెట్టుకున్న ఆశలను నెరవేర్చే సామర్థ్యాన్ని సమితి క్రమంగా పోగొట్టుకొంటోందనీ అన్నారు. సమితికి సైనికబలం ఏర్పడటం అసాధ్యంగా ఉన్నదనీ, అందువల్ల దురాక్రమణ రవాహంలో భద్రతామండలి, అధికార హితమైనది అవుతున్నదనీ అన్నారు.

భారత, పాకిస్తాన్ సంఘర్షణను ప్రస్తావించి, శత్రుచర్యలను విరమింపజేయడంలో— ఒకమారుకాదు— నాలుగుమార్లు భద్రతా మండలి ఏకమత్యంగా వ్యవహరించిందనీ, ఇలా జరగడం ఎంతో అపురూపమనీ అన్నారు.

"భారత, పాకిస్తాన్ దేశాలు రెంటితోను మాకు మైత్రీసంబంధాలు ఉన్నాయి. అయితే యీ ఉభయ దేశాల మధ్య వచ్చిన సంఘర్షణను వెంటనే నివారింపజేయడానికి మండలిలో మా దేశం పాత్ర పరిమితమైనవుంది. మా మిత్రులుభయులూ సంప్రదింపులద్వారా యీ సమస్యను శాంతియుతంగా పరిష్కారం చేసుకోవాలనీ, యిక ఒకరిపై ఒకరికి విద్వేషానికి అవకాశం లేకుండా చేయాలనీ, మనోభీష్టాయా హృదయపూర్వకంగా అభిలషించిన. ఈ లక్ష్యం త్వరలోనే నెరవేరగలదని ఆశిద్దాం" అన్నారాయన.

నేపాల్ వాదం

తమ ఉభయుల మధ్య శాశ్వతంగా శాంతికి దోహదమిచ్చే సూత్రాన్ని అంగీకరించేందుకు భారత, పాకిస్తాన్‌లు సుముఖతను చూపగలవనే తాము ఆశిస్తున్నట్లు నేపాల్ విదేశాంగ మంత్రి శ్రీ కీర్తినిధిబిస్తా అన్నారు. ఈయన నేపాల్ మంత్రిమండలి ఉపాధ్యక్షుడు కూడ.

ఈ సూత్రాన్ని రూపొందించడంలో సమితి కార్యదర్శి ఉథాంట్‌పట్ల భారత, పాకిస్తాన్‌లు సమరసదోరణిని అవలంబిస్తాయనే తాము ఆశిస్తున్నా మన్నారు.

వియత్నాంలో శాంతిస్థాపనకు సమితి ఇంకా పెద్దపాత్ర వహించవలసి ఉన్నదనీ, జెనీవా ఒప్పందాలు లోబడి శాంతిని సాధించేందుకు సమితి కృషిచేయాలనీ ఆయన అన్నారు.

అజ్ఞాతవీరుని సమాధిపై రాష్ట్రపతి పుష్పాంజలి

ప్రాగ్, అక్టోబర్ 6 : భారత రాష్ట్రపతి మొన్న యిక్కడి విటోటోవ్ కొండపై దగల చెకోస్లొవేకియా అజ్ఞాతవీరుని సమాధిపై పుష్పాంజలి ఘటించారు.

ఆయనకు యిక్కడ చెకోస్లొవేకియా రక్షణమంత్రి శ్రీ బొహుస్లావ్ లొకుస్కీ మున్నగు ఉన్నతాధికారులు స్వాగతం యిచ్చారు. సమాధిపై పుష్పగుచ్ఛం వేసి వీరు ఉభయ దేశాల మైత్రిని గురించి జరిగింది.


అందరిప్రశంసలు అందుకుంటున్న
5 వ వారం
గోకుల్ ఆర్ట్ థియేటర్స్ వారి...
విశాల హృదయాలు
డైరెక్షన్: B.S.నారాయణ
సంగీతం: T.V.రాజు
ప్రొడ్యూసర్: D.కృష్ణమూర్తి
REVATHI
ఆంధ్ర కృష్ణా ప